




సంచలన సాయంకాల పత్రిక

# సత్యం

https://www.satyamdaily.net/

బుధవారం 16-4-2025

సంపుటి: 21 సంచిక: 19
పేజీలు: 8 వెల: రూ.1

• ఎడిటోరియల్

# 50 రోజుల్లోనే ట్రంప్ తిరోగమనం!

టారిఫ్(పన్నుల)ల బాదుడుతో ప్రపంచ దేశాలపై దాడికి దిగిన ట్రంప్ దొరకు తత్వం బోధపడినట్లుంది. మూడు నెలల పాటు తాను ప్రకటించిన పన్నుల యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లు చేసిన ప్రకటన దేనికి సంకేతం? ఆయన మడమ తిప్పారనుకోవచ్చా? అయితే ప్రపంచ మార్కెట్ల పట్ల ఏ మాత్రం గౌరవం ప్రదర్శించని చైనా వస్తువులపై పన్నును మరింతగా పెంచి 125 శాతం విధిస్తున్నామని, దీనిపై ఎలాంటి సంప్రదింపులు ఉండవని ట్రంప్ చెప్పటం మేకపోతు గాంభీర్యం తప్ప మరొకటి కాదు. యావత్ ప్రపంచం మీద పన్నుల దాడి చేసిన ట్రంప్ నిర్వాకం కారణంగా భారీగా పతనమైన స్టాక్‌మార్కెట్లు.. పన్నుల పెంపును మూడు నెలలు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన తర్వాతే తిరిగి కోలుకున్నాయి. చిత్రం ఏమిటంటే చైనా విషయంలో ట్రంప్ వెనక్కి తగ్గకుండా.. మరింతగా పన్నులు పెంచిన తర్వాత కూడా చైనా స్టాక్‌మార్కెట్లు మిగతా వాటితో పాటు గురువారం కోలుకున్నాయి. అసలు చైనా మీద పన్నుల పెంపు ఎందుకు ప్రభావం చూపలేదు? దాని పర్యవసానాలేమిటి? మిగిలిన దేశాలపై పన్నుల పెంపును మూడు నెలల వాయిదాకు దోహదం చేసిన అంశాలేమిటి? అన్న చర్చలు మొదలయ్యాయి. తమ మంత్రిత్వ శాఖలు, వాణిజ్య ప్రతినిధితో 75 దేశాలు సంప్రదింపులు జరిపినట్లు ట్రంప్ చెప్పుకున్నాడు. అలాంటి వారి మీద సభ్య సమాజం ఉచ్చరించటానికి సిగ్గుపడే పదజాలంతో రెచ్చిపోయాడు. రిపబ్లికన్ పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ 'మనకు ఫోన్లు చేస్తున్న దేశాల వారు ప్లీజ్ ప్లీజ్ సర్ ఒప్పందం చేసుకోండి, నేను ఏదైనా చేస్తాను' అని బతిమాలుతున్నారని, చివరకు తనను ముద్దు పెట్టుకుంటానన్నారని నోరు పారేసుకున్నాడు. ఇది నిజమా? అబద్ధాలు, గొప్పలు చెప్పటంలో ఆరితేరిన ట్రంప్ గురించి తెలిసినప్పటికీ తెరవెనుక సిగ్గు ఎగ్గూలేని అలాంటి బాపతు ఉన్నా ఆశ్చర్యం లేదు. చైనా సరేసరి తగ్గేదేలే అని చెప్పింది. మిత్రపక్షంగా ఉన్న ఐరోపా సమాఖ్య 2300 కోట్ల డాలర్ల మేరకు అమెరికా వస్తువులపై పన్ను విధించనున్నట్లు ప్రకటించింది. కెనడా కూడా అదే బాటలో ఉంది. ఎటొచ్చీ మన దేశం మాత్రమే మౌనవ్రతం పాటిస్తోంది. ఎటూ చెప్పకుండా గోడ మీద పిల్లి వాటం ప్రదర్శిస్తోంది. ఎక్కువ పన్నులు విధించిన దేశాల నుంచి దిగుమతి చేసుకున్న సరుకులను తిరిగి వేరే దేశాలకు ఎగుమతి చేయవద్దని వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ ఎగుమతిదార్లను హెచ్చరించారు. అలా జరుగుతోందని గతంలో ఎన్నడూ ప్రభుత్వం చెప్పలేదు. ఇప్పుడు మంత్రే అలా మాట్లాడారంటే జరుగుతున్నదేమిటో అర్థం చేసుకోవచ్చు. గతంలో అలా చేసి ఉంటే.. మన దేశ ఎగుమతులు పెంచామని బీజేపీ పాలకులు కొట్టుకుంటున్న డబ్బా ప్రచారంపై అనుమానం కలగకమానదు. ఆ విషయం పక్కన పెడితే.. అమెరికా పన్నుల వాయిదా నిర్ణయానికి దారి తీసిందేమిటంటే ఏప్రిల్ ఐదున 150 సంస్థల పిలుపు మేరకు 20 లక్షల మంది జనం అమెరికాలోని 1400 ప్రదేశాల్లో నిరసనలు, ప్రదర్శనలు చేశారు. పన్నుల పెంపు నుంచి వెనక్కు తగ్గకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. తొలుత మద్దతు ప్రకటించిన ద్రవ్య పెట్టుబడిదారులు, ఇతరులు కూడా పర్యవసానాలను చూసి వైఖరి మార్చుకుంటున్నారు. ఒక్కరంటే ఒక్క ఆర్థికవేత్త కూడా సానుకూలంగా మాట్లాడిన దాఖలాల్లేవు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత భారీగా పెరుగుతుందని భావించిన ఎలన్‌మస్క్ సంపద ఇప్పటి వరకు 13,500 కోట్ల డాలర్లు హరించుకుపోయింది. చైనాతో సహా ఎవరి మీదా పన్నులు వేయవద్దని, పునరాలోచించాలని ట్రంప్‌ను మస్క్ గట్టిగా కోరినట్లు వాషింగ్టన్ పోస్టు పత్రిక రాసింది. చైనా వెనక్కు తగ్గకపోగా ఐరోపా సమాఖ్య కూడా ప్రతిఘటనకు పిలుపు ఇచ్చింది. పన్నుల విధింపులో కీలక పాత్ర పోషించిస సలహాదారు పీటర్ నవారో, మరో కీలక సలహాదారు ఎలన్‌మస్క్ రోడ్డెక్కి దుమ్మెత్తి పోసుకుంటున్నారు. ఈ పరిణామాలతో గోడమీద పిల్లులు కూడా వ్యతిరేక శిబిరంలో చేరే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. స్వదేశంలో పెట్టుబడులు పెట్టి వస్తూత్పత్తి చేయాలన్న పిలుపునకు పెద్ద స్పందన కనిపించటం లేదు. ఈ మూడు నెలల కాలంలో లొంగుబాటును ప్రదర్శించే దేశాలపై కొన్ని ఒప్పందాలను రుద్ది లబ్ధి పొందే ఎత్తుగడ కూడా దీని వెనుక ఉండవచ్చు. ఒకడుగు వెనక్కు వేసిన ట్రంప్‌ను పూర్తిగా దారికి తేవాలంటే అమెరికన్లు మరింతగా వీధుల్లోకి రావాలి, బాధిత దేశాలన్నీ సమైక్యం కావాల్సిన అవసరం ఉంది. ఎన్నికల్లో భారీ విజయం సాధించి, అధ్యక్ష పీఠం అధిష్టించిన యాభై రోజుల్లోనే 'పిచ్చివాడు' అని పిలిపించుకున్న చరిత్ర, పూర్తి వ్యతిరేకత మూటగట్టుకున్న ఘనత ట్రంప్‌దే!

# జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి




**- నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను షెడ్యూల్ ఏరియాలో కలపాలి**

**- అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలి**

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో నూతనంగా ఆదివాసులకు ఐటిడీఏ ఏర్పాటు చెయ్యాలని మాజీ ఎంపీ, ఆదివాసీ అధికార రాష్ట్రీయ మంచ్ జాతీయ కో-చైర్మన్ మిడియం బాబూరావు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం నగరంలో గల యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విభజిత శ్రీకాకుళం జిల్లాలో సుమారు 1లక్ష 50 వేల మంది ఆదివాసులు జీవిస్తున్నారన్నారు. ఉమ్మడి జిల్లా ఉన్నప్పుడు సీతంపేట ఐటిడిఎ శ్రీకాకుళం జిల్లాలో బాగంగా ఉండేదన్నారు. సీతంపేట ఐటీడీఏ ప్రాంతాన్ని పార్వతీపురం మన్యం జిల్లాలో విలీనం కావడంతో శ్రీకాకుళం జిల్లా గిరిజనులకు ఐటీడీఏ ప్రాజెక్టు లేకుండ పోయిందన్నారు. గత ఎన్నికల హామీలో కూటమి ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లాలో ఐటీడీఏ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తామని హామీనిచ్చి ఏడాది కావస్తున్నా నేటికి అతిగతి లేదని, తక్షణమే శ్రీకాకుళం జిల్లాలో ఆదివాసుల సంక్షేమం కోసం నూతన ఐటి డీఏ ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు గత నెలలో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో స్వయంగ రాష్ట్ర గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి గారు శ్రీకాకుళం జిల్లాలో నూతన ఐటీడీఏ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారని గుర్తు చేశారు శ్రీకాకుళం జిల్లాలో ఆదివాసిలు నివసిస్తున్న ఒక్క గ్రామం కూడా షెడ్యూల్ ఏరియాలో లేదని షెడ్యూల్ ఏరియాలో లేకపోవడంతో ఆదివాసుల భూమి,అడవులు రక్షణ లేకుండ పోయిందని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే శ్రీకాకుళం జిల్లాలో 1980 లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 230 గ్రామాలు షెడ్యూల్ ప్రాంతంలో చేర్చాలని తీర్మానించి కేంద్రానికి పంపి 35ఏళ్లు గడిచిన నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలు షెడ్యూల్ ఏరియాలో కలపాలేదు రాష్ట్ర వ్యాప్తంగా ఐటిడిఎ ఆధ్వర్యంలో పీసా చట్టం ప్రకారం 1200 గ్రామాలు షెడ్యూల్ ఏరియాలో కలపాలని కేంద్రానికి సిఫార్సు చేసిన నేటికి అతిగతి లేదని, కేంద్రా రాష్ట్ర ప్రభుత్వనికి విమర్శించారు తక్షణమే నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలు షెడ్యూల్ ప్రాంతంలో చేర్చాలని డిమాండ్ చేశారు ఆదివాసీల భూముల రక్షణ, సంక్షేమము కోసం తక్షణమే రాష్ట్ర గిరిజన సలహా మండలి ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఎదుర్కొంటున్న ప్రధాన మైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న ఆదివాసుల అటవి ఉత్పత్తులు గిట్టుబాటు ధరలు కొనుగోలు చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. చింతపండు కిలో రూ.50, చీపురు మద్దతుదర రూ.70, (జీడి మామిడి పంట కిలో రూ.200 రూపాయిలు 80 కేజీల బస్తాకు రూ.16000)జిసిసి ద్వార కొనుగోళ్లు చేసి ఆదివాసీలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం టూరిజం అభివృద్ధి పేరుతో ఏజెన్సీ ప్రాంతాల్లో సహజ వనరులు ప్రవేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలువిరమించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభు త్వం స్వయంగా ఐటీడీఏ ద్వారా టూరిజం అభివృద్ధి పేరుతో వర్క్‌షాప్ పెట్టి ఏజెన్సీ ప్రాంతాల్లో అపారమైన సహజ వనరులు ప్రవేట్ సంస్థలకు దారదత్తం చెయ్యడానికేనని ప్రభుత్వా విధానాన్ని తీవ్రంగా ప్రశ్నించారు.

శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలంలో నిర్మాణనికి ప్రయత్నం చేస్తున్న అణు విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం రద్దు చేయాలని మధు డిమాండ్ చేశారు. ఆది వాసీలు అభివృద్ధి చెయ్యాలంటే నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలు షెడ్యూల్ ప్రాంతంలో కలిపి 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ ఏర్పాటు చేసి ఆదివాసుల సంక్షేమమైన విద్య, వైద్యం,ఉపాధి అవకాశాలు ఆదివాసీలకు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర శ్రీకాకుళం ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొంతు అప్పారావు ,ఎన్,అప్పన్న ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సవర పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు



మండలంలోని ఆడవరం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భోగెల ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో 4వతరగతి తెలుగు పాఠ్యాంశం" ఏరువాక" పాట రచించిన కవి" బిరుదు రామరాజు "శత జయంతి ఉత్సవం సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి ఉత్సవాన్ని కూడా నిర్వహించారు. వీరేశలింగం పంతులు చేసిన సంఘసంస్కరణలు గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సోనిమి పాపారావు పాల్గొన్నారు. **-సత్యంన్యూస్, శ్రీకాకుళం.**

## శనిత్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఈనెల 26న శని త్రయోదశి సందర్భంగా తైలాభిషేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు అమ్మ సంస్థానం ప్రధాన అర్చకులు శ్రీపాద సురేష్ శర్మ పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా కొన్ని రాశుల వారు తైలాభిషేకంలో పాల్గొనడం ద్వారా వారికి మంచి చేకూరుతుందన్నారు. ఈ అభిషేకంలో పాల్గొనేవారు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

## పూర్వ విద్యార్థుల వితరణ

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

గురజాడ కళాశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు (2016-2019 డిగ్రీ) బ్యాచ్ బుధవారం వితరణ అందజేశారు. ఈ కళాశాలలో చదివిన ఒక గ్రూపుగా ఏర్పడి హీల్ ఫౌండేషన్‌ను స్థాపించారు. ఈ ఫౌండేషన్ తరుపున సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా అనారోగ్యంతో బాధపడుతున్న దామోదర గోవిందరావు, లక్ష్మి దంపతులకు వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు షణ్ముఖ, రాకేష్‌లు మాట్లాడుతూ భవిష్యత్‌లో కూడా తమ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వివరించారు.





**షోలే భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ఓ ఐకానిక్ ఫిల్మ్. ఎప్పటికీ షోలే పేరు పరిశ్రమ ఉన్నంతకాలముంటుంది. పక్కా కమర్షియల్ సినిమాకు ఓ మాడల్ షోలే. సినిమాలో పాత్రలన్నీ వేటికవే ప్రాధాన్యత సంతరించుకుంటే.. వాటిని పోషించిన పాత్రధారులు కూడా అదే స్థాయిలో న్యాయం చేయడం.. 24 క్రాఫ్ట్స్ కుదరడంతో షోలే ఓ బ్లాక్ బస్టర్‌గా నిల్చింది. ఆ పాత్రలన్నింటిలోనూ గబ్బర్ సింగ్ పాత్రకు దక్కిన గుర్తింపు అంతా ఇంతా కాదు. అందుకే ఆ పాత్రకు అదే స్థాయిలో డిమాండ్ కూడా ఏర్పడిందట. ఎంతగా అంటే.. ఆ సినిమాలో ఓ స్టార్ హీరో కూడా తన హీరో పాత్ర కాదని గబ్బర్ సింగే కావాలనేంత!**

# హీరో చాన్స్ వద్దనుకుని.. గబ్బర్ పాత్రపై మనసుపడ్డాడు!

ఏ దోస్తీ హమ్ నహీ చోడెంగే అంటూ అమితాబ్, ధర్మేంద్ర ఎంట్రీ పాటతోనే ఒక ఊపు తీసుకొచ్చిన షోలేలో.. ఆర్డీ బర్మన్ మ్యూజిక్ ఎంత మ్యాజిక్ చేసిందో.. ఆ సినిమా కథనం.. అందులో మిగిలిన పాత్రలు.. మరీ ముఖ్యంగా హరె ఓ సాంబా అంటూ ఒక వెకిలినవ్వు నవ్వే గబ్బర్ సింగ్ పాత్ర ఇవన్నీ ఎవర్ గ్రీన్.

షోలేలో అన్నీ సమపాళ్లల్లో కుదిరినా.. అన్నింటి కంటే వావ్ అనిపించిన గబ్బర్ సింగ్ పాత్ర మాత్రం అన్నింటికంటే డిమాండ్ సంతరించుకుంది. అయితే, గబ్బర్ సింగ్ పాత్రకు అమ్జాద్ ఖాన్ ఎంత సూటయ్యాడు.. ఎంత న్యాయం చేశాడన్నది రెస్ట్ ఆఫ్ హిస్టరీ అయితే.. అంతకుముందు ఆ పాత్రకోసం రమేష్ సిప్పీ మరో ఇద్దరినీ సంప్రదించిన విషయమూ తెలిసిందే.

అందులో ఒకరు డ్యానీ అయితే, మరొకరు రంజిత్ సంభావ్య. కానీ, వివిధ కారణాల వల్ల ఆ పాత్రను వారు చేయలేకపోవడంతో అమ్జాద్ ఖాన్‌ను వెతుక్కుంటూ వెళ్లింది గబ్బర్ సింగ్ పాత్ర. కానీ, తనను వెతుక్కుంటూ వచ్చిన ఆ పాత్రకు పూర్తి న్యాయం చేసి తన సినిమా జీవితంలోనే తన పేరు అమ్జాద్ ఖాన్ కన్నా కూడా గబ్బర్ సింగ్‌గానే స్థిరపడ్డారు అమ్జాద్ ఖాన్.

అలాంటి గబ్బర్ సింగ్ పాత్రను.. షోలేలో ప్రధాన పాత్రధారులైన మరో ఇద్దరు మేం చేస్తామంటే మేం చేస్తామంటూ రమేష్ సిప్పీని అడిగారట.

వారిలో ఒకరు సూపర్ స్టార్ అమితాబ్ అయితే.. మరొకరు సంజీవ్ కుమార్.

షోలేలో జై పాత్రను అమితాబ్ పోషిస్తే ఠాకూర్ పాత్రలో సంజీవ్ కుమార్ ఒదిగిపోయాడు. కానీ, వీరిద్దరూ ఐకానిక్ గబ్బర్ పాత్రపై మనసుపడ్డారట.

ఈ విషయాన్ని ఈ సినిమా రచయిత సలీం ఖాన్ తమ గురించి తీసిన వెబ్ సీరీస్ యాంగ్రీ యంగ్ మెన్- ది సలీం జావేద్ స్టోరీ ప్రమోషన్‌లో భాగంగా షేర్ చేసుకున్నారు.

ధర్మేంద్ర మాత్రం తనకు ఇచ్చిన వీరు రోల్ గురించి చాలా సంతోషంగా కనిపించేవాడని.. కానీ, అమితాబ్, సంజీవ్ కుమార్ లో మాత్రం గబ్బర్ పాత్ర పోషించాలనే క్యూరియాసిటీ సినిమా మొత్తం కనిపించిందంటారు సలీంఖాన్. అంతగా ఈ సినిమాలో ముఖ్య పాత్రధారులను కూడా గబ్బర్ పాత్ర ప్రభావితం చేసిన ఘటనలను ఆయన గుదిగుచ్చారు.

అయితే, ఆ పాత్రను గబ్బర్‌సింగా అమ్జాద్‌ఖాన్ నభూతో అన్నట్టుగా చేయడంతో.. అమ్జాద్ ఖాన్ మాత్రమే చేయగలడన్నట్టుగా ఆ తర్వాత ఆయన పేరు మారుమోగింది.

### అసలు గబ్బర్ పాత్రెలా సృష్టించబడింది..?

మధ్యప్రదేశ్ భిండ్ జిల్లా డాంగ్‌కు చెందిన గబ్రా. 24 ఏళ్లకే మూడు రాష్ట్రాల ప్రభుత్వాలకు నిద్ర లేకుండా చేసిన బందిపోటుగా ఎదిగాడు. ఆ కాలంలోనే అతడిపై 50 వేల రూపాయల రివార్డును ప్రకటించింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. గబ్రా క్యారెక్టర్ కూడా చాలా భిన్నమైంది. ఎంత క్రూరుడో అంత భక్తిపరుడు. అయితే, ఆభక్తిలోనూ తన క్రూరత్వాన్ని చాటేవాడు. అలా లక్ష్మణుడు శూర్పణక ముక్కూ, చెవులు కోసినట్టు.. 116 మంది పోలీసుల ముక్కులు, చెవులు కోసి తన కులదైవానికిచ్చాడట. అంతటి క్రూరత్వ మున్న క్యారెక్టర్ అప్పట్లో హాట్ టాపిక్ కావడంతో.. దాన్నే తమ కథలో విలన్ కు స్ఫూర్తిగా తీసుకున్నారు రచయితలు సలీం-జావేద్. దాన్నే మరింత సినిమాటిక్ గా మార్చి షోలే సినిమాలో ఆ పాత్రను హైలెట్‌గా మార్చేశారు.

**బాతాఖానీ.కామ్ సౌజన్యంతో...**

# తమన్నా సెంటిమెంట్ కొనసాగిస్తాడా..?

సినిమా వాళ్ల సెంటిమెంట్స్ లో భాగంగా ఫలానా డైరెక్టర్ తన ప్రతి సినిమాలో ఆ హీరోయిన్‌ని తీసుకుంటాడు తెలుసా అన్న విధంగ వార్తలు వచ్చేలా చేస్తాయి. ఇది ఆ దర్శకులు సెంటిమెంట్ లేదా ఆ హీరోయిన్ లక్కీ ఛార్మ్ గా భావిస్తారు కాబట్టే కొనసాగిస్తారు. హీరో, హీరోయిన్ కాంబినేషన్, డైరెక్టర్ హీరో కాంబినేషన్ ఎలానో.. డైరెక్టర్ హీరోయిన్ కాంబినేషన్స్ కూడా కొన్నిసార్లు వర్క్ అవుట్ అవుతుంది. ఐతే ఇలాంటి కాంబినేషన్స్ చాలా అరుదుగా ఏర్పడతాయి. ప్రస్తుతం ఈ సెంటిమెంట్ తో సినిమాలు చేస్తున్న దర్శకుల లిస్ట్ లో సంపత్ నంది ఉంటారు. ఆయన మొదటి సినిమా ఏమైంది ఈవేళ వదిలిపెడితే తర్వాత చేసిన రచ్చ నుంచి ఆయన చేసిన ప్రతి సినిమాలో తమన్నా హీరోయిన్‌గా నటించింది. ఓదెల 1 లో సంపత్ నంది తమన్నాని మిస్ చేశాడు. అఫ్కోర్స్ అది ఆయన డైరెక్షన్ చేయలేదు కానీ అన్నీ ఆయనే దగ్గర ఉండి ఆ సినిమాకు చూశారు. ఇక ఓదెల 2 కి మళ్లీ తమన్నాని తీసుకొచ్చారు. రెండు దశాబ్దాల కెరీర్ లో తమన్నా ఇలా పూర్తిగా పాత్రలో ట్రాన్స్ ఫర్మ్ అయ్యి చేసిన సినిమాలు చాలా తక్కువ. నాగ సాధువుగా తమన్నా తన లుక్స్‌తో ఆకట్టుకుంటుంది. తమన్నా లేకపోతే సంపత్ నంది సినిమాలు చేయడేమో అన్న రేంజ్ లో వీళ్ల కాంబినేషన్ గురించి మాట్లాడుకున్నారు. ఐతే ఓదెల 2 కన్నా ముందే సంపత్ నంది సాయి ధరం తేజ్‌తో గాంజా శంకర్ చేయాల్సింది కానీ అది మధ్యలో ఆగిపోయింది. ఐతే గాంజా శంకర్ మిస్సైనా మరో సినిమా లైన్లో పెట్టాడు సంపత్ నంది. యువ హీరో శర్వానంద్ తో సంపత్ నంది సినిమా రాబోతుంది. ఈ సినిమా 1965 బ్యాక్ డ్రాప్‌లో ఉంటుందని తెలుస్తుంది. ఐతే సంపత్ నంది సెంటిమెంట్ ప్రకారం శర్వా సినిమాలో కూడా తమన్నాని రిపీట్ చేస్తాడా అన్నది చర్చల్లో ఉంది. ఓదెల 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ కి శర్వానంద్ గెస్ట్‌గా వచ్చి తమన్నాతో కలిసి నటించాలని ఉందని చెప్పాడు. మరి శర్వాతో చేసే సినిమాకు సంపత్ మళ్లీ తమన్నా సెంటిమెంట్ రిపీట్ చేసినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని చెప్పొచ్చు.

- తుపాకి.కామ్ సౌజన్యంతో...



## బెవరేజ్ హమాలీల ఉపాధి కాపాడాలి

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఏపీబెవరేజ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎచ్చెర్ల డిపో హమాలీల ఉపాధిని కాపాడాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, ఎపిబీసీయల్ హమాలీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.బంగార్రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమస్యపై బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా రెవిన్యూ అధికారికి యూనియన్ ప్రతినిధులు వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎచ్చెర్ల మండలం ఎచ్చెర్లలో 100మంది దళిత కుటుంబాలకు చెందిన 4ఎకరాల భూమిలను 1986లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని ఎచ్చెర్ల లో యారక్ బాటిలింగ్ యూనిట్ ఏర్పాటు చేసి సారా తయారీ కేంద్రంలో దళిత కుటుంబాల వారికి కార్మికులుగా, హమాలీలుగా ఉపాధి కల్పించారన్నారు. అప్పటి ప్రభుత్వము సారా తయారీ నుంచి ఇప్పుడు ఏపీ బేవరేజ్ కార్పొరేషన్ లిమిటెడ్, ఐయంఎల్ డిపోగా నడుస్తుందన్నారు. దీనిలో 80మంది హమాలీలుగా లోడింగ్, అన్ లోడింగ్ పనులు పని చేస్తూ రోజువారీ వచ్చే ఆదాయంపైనే హమాలీ కుటుంబాలు ఆధారపడి జీవనం సాగిస్తున్నాయన్నారు. ప్రస్తుతం 220మద్యం షాపులకు ఎచ్చెర్ల డిపో నుంచి మద్యం సరఫరా చేస్తున్నారన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో డిపో లేకపోవడం వలన ఇక్కడ నుంచే 40షాపులకు సరఫరా చేస్తున్నామని, భవిష్యత్‌లో 40షాపులు తగ్గిపోతాయన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ప్రభుత్వం సొంత గోడౌన్‌లలో స్టాక్ ఉంచి మద్యం సరఫరా చేస్తుంటే అదనంగా టెక్కలిలో మరో డిపో ప్రైవేట్ గోడౌన్ అద్దెకు తీసుకొని ప్రారంభించేందుకు ప్రతిపాదన చేస్తున్నట్లు తెలిసిందన్నారు. దీని వలన గోడౌన్‌కు అద్దె చెల్లించవలసి ఉంటుందని, సిబ్బందిని అదనంగా ప్రభుత్వం నియమించవలసి ఉంటుందన్నారు. దీని వలన ప్రభుత్వంపై అదనపు భారం పడుతుందని డీఆర్వోకు వివరించారు. ఎచ్చెర్ల డిపో వలన ప్రభుత్వంకు ఆదాయం సమకూరుతున్నదని, ఇప్పుడు కొత్తగా టెక్కలిలో అదనంగా మరో డిపో ప్రైవేట్‌గా ఏర్పాటు చేయడం వలన ప్రభుత్వంపై అదనంగా భారం పడుతుందన్నారు. మరోవైపు ఎచ్చెర్ల డిపో పైనే ఆధారపడిన 80 దళిత, పేద కుటుంబాలకు చెందిన హమాలీలకు తగినంత ఆదాయం లేక కార్మికుల కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఏపీబీసియల్ ఆధ్వర్యంలో టెక్కలి లో అదనంగా మరో డిపో ఏర్పాటు ప్రతిపాదనను ఉపసంహరించి హమాలీల ఉపాధిని కాపాడాలని కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో ఎన్.రమణ, ఎన్.నరేంద్రకుమార్, ఎన్.వెంకటేష్ తదితరులున్నారు.



## పదోన్నతులు కల్పించాలి



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

సచివాలయంలో పని చేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన మంత్రి సంబంధిత శాఖ మంత్రికి విషయం వివరించారు. ఈ ఒక్క శాఖ లోనే పదోన్నతులు పెండింగ్‌లో ఉండిపోయాయని, తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రికి ధన్యవాదములు తెలుపుతున్నట్లు జిల్లా అధ్యక్షులు ఈగల తిరుపతిరావు, కమిటీ సభ్యులు వజ్జ నరసయ్య, సుధ, నవీన్, శేఖర్ తదితరులు తెలిపారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరండి

(సత్యంన్యూస్, టెక్కలి)

ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరుతూ మండలంలో బూరగాం జడ్పీ హెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు గుట్లా రాము పరిసర ప్రాంత ప్రాథమిక పాఠశాలలు, విద్యార్థుల తల్లిదండ్రుల ఇళ్ళకు వెళ్లి రానున్న కోరారు. ఈమేరకు సీనియర్ ఉపాధ్యాయులు అచ్చుతారావుతోపాటు మాదిగవానిపేట రామేశ్వరం ప్రాథమిక పాఠశాల విద్యార్థు లను కలిశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను, పౌష్టికాహారాన్ని యూనిఫామ్, బూట్లు, నోట్స్ ఇచ్చి నూతన కరికులంతో డిజిటల్ విద్యను అందిస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే ప్రవేశం కల్పించాలని విద్యార్థులు తల్లిదండ్రులను ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులను కోరారు.



## సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం తప్పదు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే పోరాటం తప్పదని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అనుబంధ సంఘ మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షులు టి.తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి కళ్యాణి అప్పలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈమేరకు బుధవారం కార్పొరేషన్ ఎదుట బుధవారం నిర్వహించిన ధర్నాలో వీరు మాట్లాడారు. కార్పొరేషన్‌తోపాటు రాష్ట్రంలో ఉన్న అన్ని నగర పంచాయతీలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలన్నారు. చనిపోయిన, రిటైర్మెంట్ అయిన కార్మికుల పిల్లలకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. నగర జనాభా అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచి పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం మున్సిపల్ ప్రజారోగ్య అధికారి పి.సుధీర్ కుమార్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జె.గురుమూర్తి, మణి, ఆర్.గణేష్, రామచంద్ర, అర్జీ గణేష్, రసూల్, కిరణ్, సోషల్ మీడియా ప్రతినిధులు అరుగుల రమణ, కె.తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.




# పెండింగ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి, పరిపాలనాపరమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశిస్తూ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భూ పరిపాలన, తాగునీటి సరఫరా, ఐసీడీఎస్, గ్రామ సచివాలయాల పనితీరు వంటి కీలక అంశాలపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన అధికారులను హెచ్చరించారు. మండలస్థాయి అధికారులు తమ మండలకేంద్రాల్లో, జిల్లా స్థాయి అధికారులు కలెక్టర్ కార్యాలయంలో పాల్గొన్నారు. సమావేశంలో భూ పరిపాలన, సమగ్ర శిశు అభివృద్ధి కార్యక్రమం, పట్టణ ప్రాధికార సంస్థలు, గ్రామీణ నీటిపారుదల, పంచాయతీరాజ్, గ్రామ సచివాలయ వ్యవస్థ, ఆంధ్రప్రదేశ్ సేవా, మీ సేవా వంటి శాఖల పనితీరు సమీక్షించారు. భూ పరిపాలన అంశాలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదుల పరిశీలనను ప్రామాణికంగా డివిజన్ల స్థాయిలో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఆక్రమణల క్రమబద్ధీకరణ, గృహ స్థలాల పునఃపరిశీలన, ప్రాథమిక గ్రామాల పునఃసర్వే, ప్రభుత్వ భూముల వివరాలు, నీటి పన్ను వసూళ్లపై సమీక్ష కొనసాగింది. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్లు, జిల్లా ప్రణాళికాధికారి, గ్రామీణ నీటిపారుదల అధికారుల మధ్య సమన్వయం తప్పనిసరిగా ఉండాలన్నారు. పల్లెపండుగ నేపథ్యంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో మెటీరియల్ కాంపోనెంట్ వినియోగాన్ని గ్రామస్థాయి ఇంజినీర్లు, సహాయ ఇంజినీర్ల వద్దే పర్యవేక్షించాలన్నారు. ప్రధానమంత్రి సూర్య గృహ పథకంలో బ్యాంకులు, కాంట్రాక్టర్ల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ సచివాలయ వ్యవస్థలో కొత్త విధానాలను అమలు చేయడంలో ఉద్యోగుల హాజరు, సర్వేలు ముఖ్యమని తెలియజేశారు. పరిశుభ్రతపై, ప్రత్యేకించి ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రమేయం ఉన్న కమిటీల పనితీరు పర్యవేక్షించాలన్నారు. ప్రజాఫిర్యాదుల పరిష్కార స్థితిగతులు, పరిష్కరించిన ఫిర్యాదుల పరిశీలన, ఆంధ్ర ప్రదేశ్ సేవా, మీ సేవా దరఖాస్తులపై సమగ్ర సమీక్ష జరిగింది. సమీక్షకు ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈఓ శ్రీధర్ రాజా, డిపీవో భారతి సౌజన్య, వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాధ స్వామి, ఐసిడిఎస్ పీడి బి.శాంతి శ్రీ, డ్వామా పీడీ సుధాకర్, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ కృష్ణమూర్తి, హౌసింగ్ పీడీ నగేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ కిరణ్ కుమార్, జిల్లాలోని ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, జిల్లా, మండలస్థాయి అధికారులు, హాజరయ్యారు.

## రెండు నెలల్లో 5 బ్యాంకు ఉద్యోగాలు

(సత్యంన్యూస్, ఆమదాలవలస)

ఆమదాలవలసలోని బీఆర్‌నగర్‌కు చెందిన నక్క జ్యోత్స్న 2 నెలల్లో 5 బ్యాంకు ఉద్యోగాలు సాధించారు. (తెలంగాణ గ్రామీణ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర పీ.వోలుగా ఎంపికయ్యారు). తాజాగా మంగళవారం విడుదలైన యూనియన్‌బ్యాంక్ ఫలితాల్లో పీ.వో కొలువు సాధించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ల్లో 2క్లర్క్ పోస్టులు సాధించారు. ఈమె తండ్రి కింతలి హైస్కూల్‌లో తెలుగు ఉపాధ్యాయుడు, తల్లి ఓవీపేట మాజీ సర్పంచ్, జ్యోత్స్న తమ్ముడు తరుణ్ కూడా 2 బ్యాంకు కొలువులు సాధించారు. తమ తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఇది సాధ్యమైందన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగులకు ఏపీజీఐఎల్ సేవలు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఏ.పి.జి.ఎల్.ఐకు సంబందించిన సేవలైన పాలసీలజారీ, లోనులు, క్లైములు మంజూరయ్యాని సహాయ సంచాలకులు ఎస్.సతీష్‌కుమార్ తెలిపారు. ఈమేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏపీజీఐఎల్‌కు సంబంధించిన ఆన్‌లైన్ నిధి పోర్టల్ ద్వారా మంజూరు చేశామన్నారు. ఈ సదుపాయం కార్యాలయ డీడీఓలకు కూడా కల్పించామన్నారు. శ్లాబ్ రేటుకు మించి ప్రీమియం రికవరీ చేసిన ఉద్యోగులు నిధి పోర్టల్‌లో సంబంధిత ధృవపత్రాలను అప్‌లోడ్ చేయాలన్నారు. అనంతరం సంబంధిత డీడీఓకు ఫార్వర్డ్ చేయాలని సూచించారు. డీడీఓ యూజర్‌లో పాలసీ ప్రాసెస్ చేస్తే పాలసీ జనరేట్ అవుతుందన్నారు. అన్నీ పాలసీలపై నామినేషన్ కూడా ఇదేవిధంగా అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. దీనిని గమనించి ఆన్‌లైన్‌లో ఏపీజీఎల్ఐ సేవలను ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులందరూ వినియోగించుకోవసినదిగా ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## ఇంటర్‌లో ప్రతిభకు ప్రోత్సాహాలు

(సత్యంన్యూస్, సరుబుజ్జిలి)

మండలంలోని రొట్టవలస జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్మీడియట్‌లో ప్రతిభ చూపినవారికి బుధవారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఇటీవల విడుదలైన ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో పలువురు విద్యార్థినిలు అత్యధిక మార్కులు సాధించడంతో స్థానిక ప్రధానోపాధ్యాయులు కె.రామకృష్ణారావు చేతుల మీదుగా వారికి ప్రోత్సాహకాలను బహుకరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎంవీ రమణమూర్తి, సీహెచ్ రాజశేఖర్, వి.రామకృష్ణ పాల్గొన్నారు.



## ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

శ్రీకాకుళం నియోజకవర్గ ప్రజల కోసం ఎమ్మెల్యే గొండు శంకర్ నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్"కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు 80 అడుగుల రోడ్డులోని టీడీపీ కార్యాలయానికి చేరుకుని యువనేతకు తమ సమస్యలు బుధవారం విన్నవించుకుంటున్నారు. ఉదయం 7 గంటల సమయానికి దాదాపు వంద మంది వినతి పత్రాలతో ఇంటి వద్ద నుండి బారులు తీరుతున్నారు. నియోజకవర్గ ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావించే ఎమ్మెల్యే శంకర్ ప్రతి ఒక్కరి సమస్యను చిత్తశుద్ధితో వింటూ నేనున్నానని భరోసా ఇస్తున్నారు. నియో జకవర్గానికి చెందిన పలువురు ప్రజలు తమ సమస్యలపై యువనే తను కలిసి తాము ఎదుర్కొంటున్న కష్టాలు తీర్చాలని విజ్ఞప్తి చేశారు. అంగన్‌వాడీలు, ఉపాధ్యాయులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేత దృష్టికి తీసుకువచ్చారు. జీతాలు పెంచాలని అంగన్వాడీ టీచర్లు, ఉపాధి, ఉద్యోగాలు కల్పించాలని నిరుద్యోగుల నుంచి విన నిరుద్యోగుల నుంచి వినతులు అందాయి. విద్య, వైద్య ఖర్చులకు సాయం అందించాలని పలువురు కోరారు. వైసీపీ నేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని తమ భూములను బలవంతంగా లాక్కున్నారని, తమకు న్యాయం చేయాలని యువనేతకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. అందరి సమస్యలను ఓపిగ్గా విన్న ఎమ్మెల్యే సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతామని భరోసా ఇవ్వడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఈడి తప్పుడు కేసులపై కాంగ్రెస్ నిరసన

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను ఓర్వలేక ప్రతిపక్షాల గొంతు నొక్కి దిగజారుడు చర్యలకు పాల్పడడం చాలా దురదృష్టకరమని డీసీసీ అధ్యక్షురాలు అంబటి కృష్ణారావు పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం ఆయన నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఈడి, ఈసి, ఇన్‌కమ్ టాక్స్ వంటి సంస్థలను బీజేపీ పాలకులు పావులుగా వాడుకొని తప్పుడు కేసులు బనాయించి ప్రతిపక్షాలను భయపెట్టాలనుకోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. దీనికి తమ నాయకులు రాహుల్‌గాంధీ, సోనియాగాంధీలు భయపడరన్నారు. పార్లమెంటులో తమ నాయకుడు రాహుల్‌గాంధీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక బీజేపీ ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతుందన్నారు. బీజేపీ దేశంలో సృష్టిస్తున్న అరాచకాలను ఎదురొడ్డిపోరాడుతున్న తమ నాయకుడు రాహుల్‌గాంధీ ఎదుగుదలను చూడలేక ఈడిని ఉసిగొల్పి తప్పుడు కేసులు బనాయిస్తున్నారన్నారు. ఇలాంటి ప్రతీకారచర్యలకు కాంగ్రెస్ పార్టీ భయపడేది లేదన్నారు. దీనిపై దేశం మొత్తం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వారికి అండగా నిలుస్తామని తెలియజేశారు. దీనిని శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కె వి ఎల్ ఎస్ ఈశ్వరి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సాయిదుల్లా ఖాన్, ఎచ్చెర్ల నియోజకవర్గం కో-ఆర్డినేటర్ ఆబోతుల వెంకటనాయుడు, బి.సంజీవ రావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు అంబటి దాలినాయుడు, శోడవరం చందర్రావు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రక్తదాతలందరూ ప్రాణదాతలే



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూనియర్ రెడ్‌క్రాస్ ఉపాధ్యాయులు దామోదరరావు, హెచ్‌ఎం. మల్లేశ్వరరావు, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరము ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 12 మంది రక్తదానం చేశారు. ఈ శిబిరాన్ని రాజాం రూరల్ సిఐ ఉపేంద్ర, రెడ్‌క్రాస్ చైర్మన్ సాయి ప్రశాంత్, ఎంపీటీసీ వల్లూరు గణేష్‌లు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన మనం ప్రాణాలను కాపాడుతాం అని అందువలన యువత పట్టణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో పక్కలు నాటారు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ, పురుషోత్తం, లక్ష్మి బాను, సత్యన్నారాయణ, ప్రసాద్, సూర్యకుమారి, భవాని, శ్రీరాం, రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు

'సత్యం'లో ప్రకటనల కొరకు సంప్రదించండి
8019 221 221

డ్రైవర్లు కావలెను
సాయిప్రియ ట్రావెల్స్
శ్రీకాకుళంలో పని చేయుటకు
డ్రైవర్లు కావలెను
కనీసం 2 నుండి 3 సంవత్సరాల అనుభవం కావలెను.
CONTACT:
9440001447, 8341163666

ఎం.ఇర్షాద్
USHA
ఆథరైజ్డ్ డీలర్స్
షాప్: 08942-229343
సెల్: 95731 43409
ఎ.కె. ఎంటర్‌ప్రైజెస్
ఉషా సెవింగ్ మిషన్స్, ఆఫీస్ ఫర్నిచర్..
అన్ని రకాల సెవింగ్ మిషిన్లు, ఫేషన్ మేకర్స్, ఎంబ్రాయిడరీ మిషిన్లు, స్పేర్స్ హోల్‌సేల్
రాజా కాంప్లెక్స్, కరెంట్ ఆఫీసు ఎదురుగా, జి.టి. రోడ్డు, శ్రీకాకుళం - 532 001

SSJ
శ్రీ స్వర్ణ జ్యూయలరీ
ప్రొ॥ వాళ్ళ కిరణ్‌కుమార్
99636 89666, 90009 07133
జి.టి. రోడ్డు, శ్రీకాకుళం
E-mail: sriswarnajewelleries@gmail.com

SAI OPTICIANS
సరస్వతి మహల్ ఎదురుగా, శ్రీకాకుళం
ప్రొప్రయిటర్: బి.రమణమూర్తి
సెల్: 94407 59739
బ్రాంచ్ ఆఫీస్: గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ రోడ్డు, శ్రీకాకుళం, సెల్: 94407 59739

Siva Srinivasa
Sofa Emporium
Lade Chandra Sekhar Rao
Ph. No: 94401 21710
63053 35395, sekharlifestyle99@gmail.com
NEAR SURYA MAHAL THEATRE
WOMEN'S COLLEGE ROAD,
SRIKAKULAM - 532 001



## ఎందరు టార్చర్ పెట్టినా..

# నేను టార్చ్‌బేరర్‌నే!

కొన్ని నెలల క్రితం వరకు ఆయన ఒక సామాన్య నాయకుడే. ఒక పంచాయతీకి సర్పంచ్ మాత్రమే. కానీ జిల్లా కేంద్రానికి ఎమ్మెల్యే అవ్వాలని కలగన్నారు. అహోరాత్రులు కృషిచేశారు. ఎన్నో అడ్డంకులు ఎదుర్కొన్నారు. అన్నింటికీ ఎదురొడ్డి ప్రజలు, కార్యకర్తల మద్దతుతో రికార్డు స్థాయి మెజారిటీతో ఎమ్మెల్యే అయ్యారు. పదవిలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే ఎన్నో దీర్ఘకాలిక సమస్యలను గుర్తించారు. కాళ్లకు బలపం కట్టుకుని తిరుగుతూ అవాంతరాలను, అడ్డంకులను తొలగించుకుని పనులు ముందుకు సాగేలా మార్గం సుగమం చేశారు. ఈ క్రమంలో కొందరివాడిగా మిగిలిపోతున్నారన్న విమర్శలు సైతం ఎదుర్కొంటున్నారు. అయితే తాను కొందరివాడిని కాదని అందరివాడి కంటే ఎక్కువేనంటూ ఆయన సమర్థించుకున్న తీరు కూడా సమర్థనీయమే. ఎవరూ ఊహించని విధంగా పార్టీ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఖరారు చేసుకుని ఏడాది పూర్తి అయిన సందర్భంగా 'సత్యం'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూ విశేషాలు..

**- డి.వి.రమణ, సత్యం ప్రత్యేక ప్రతినిధి**



- ★ కొందరివాడిని కాదు.. అందరివాడు స్క్వేర్
- ★ పలువురు ఇబ్బంది పెట్టి నన్ను ముంచాలని చూశారు
- ★ పార్టీ, ప్రజలే నా జెండా.. అజెండా
- ★ తొమ్మిది నెలల్లోనే ఎన్నో సమస్యలను గాడిలో పెట్టా
- ★ రథసప్తమికి రాష్ట్ర పండుగ గుర్తింపు తేగలగడం ఒక చరిత్ర
- ★ స్థానికుల సహకారంతోనే అరసవల్లి, పెదపాడు ఆక్రమణల తొలగింపు
- ★ 'సత్యం' ప్రత్యేక ఇంటర్వ్యూలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

**సత్యం: మీ ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలైంది. కొత్త ఎమ్మెల్యేగా ఈ తొమ్మిది నెలల్లో ఏం సాధించారు అంటే.. ఏం చెబుతారు?**

**ఎమ్మెల్యే శంకర్:** ఈ తొమ్మిది నెలల్లో నియోజకవర్గంలో దీర్ఘకాలంగా అనేక సమస్యల పరిష్కారానికి ఉన్న అడ్డంకులను తొలగించి వాటిని గాడిలో పెట్టగలిగాను. రథసప్తమి ఉత్సవాలకు రాష్ట్ర పండుగగా గుర్తింపు తెప్పించగలగాను. మూడు రోజులపాటు ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా గర్తింపు తెచ్చాం. ఈసారి ఉత్సవాల్లో 1.30 లక్షల మంది భక్తులు ఒకేరోజు పాల్గొనడం విశేషం. ఆ తర్వాత చెప్పుకోదగ్గది శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డు విస్తరణ. దీని దుస్థితిపై పలు సందర్భాల్లో నేను, అలాగే మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్ నాయుడు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాం. దీపం-2 పథకం ప్రారంభానికి సీఎం చంద్రబాబు జిల్లాకు వచ్చినప్పుడు కూడా ఈ సమస్యను ఆయన దృష్టిలో పెట్టగా ఆయన స్పందించి రూ.16 కోట్లు మంజూరు చేశారు. అలాగే పనులు ప్రారంభించడానికి బిటుమిన్ కావాలంటే నేనే స్వయంగా 205.8 మెట్రిక్ టన్నుల బిటుమిన్ ఇప్పించి పనులు స్టార్ట్ చేయించాను. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పనులు చాలావరకు చేశాం కూడా. ఇప్పుడు రోడ్డు నిర్మాణం చాలావరకు పూర్తి అయ్యింది. వాస్తవానికి ఈ పనులకు పరిపాలన అనుమతులు రాలేదు. అవి లేకుండా యుటిలిటీ షిఫ్టింగ్ చేయడానికి లేదు. పనులు ప్రారంభించడానికి లేదు. అయినా చేయగలిగాం. మిగిలిన డే అండ్ నైట్ నుంచి కొత్తరోడ్డు వరకు విస్తరణలో రోడ్డుకు మాస్టర్ ప్లాన్ మేరకు 60 నుంచి 80 అడుగులు విస్తరిస్తే తప్ప టీడీఆర్ బాండ్లు ఇవ్వడానికి లేదు. కానీ కార్పొరేషన్‌లో కొత్త మాస్టర్‌ప్లాన్ రూపొందలేదు. అయినా నిధులు తెచ్చి ప్రజలను ఒప్పించి రోడ్డు వెడల్పును చేపడుతున్నాం. రాగోలులో కూడా ఇవన్నీ వివరించి, ఒప్పించి రోడ్డు విస్తరణ పనులు జరిగేలా చేశాను.

**సత్యం: గతంలో అందరివాడుగా ఉన్న శంకర్ ఇప్పుడు కొందరివాడిగా మిగిలిపోతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మీ పార్టీలోనే చాలామంది అంటున్నారు. మీరేమంటారు?**

ఎమ్మెల్యే శంకర్: ఇప్పుడే మీరన్నారు. నా కార్యాలయం వద్ద ఎక్కడా లేని రద్దీ నిత్యం ఉంటోందని. నేను కొందరివాడిని కాదనడానికి అదే నిదర్శనం. పార్టీ నాకు టికెట్ ఇచ్చినప్పుడు ఎన్నికలు జరిగే వరకు 25 రోజులు పార్టీలో పలువురు నాయకులు నన్ను టార్చర్ పెట్టారు. కొందరు పార్టీ నుంచి వెళ్లిపోతే ఇంకొందరు అంటే ముగ్గురు నలుగురు పార్టీలోనే ఉండి నష్టం చేయడానికి ప్రయత్నించారు. కానీ ప్రజలు, పార్టీ కార్యకర్తలు నన్ను నమ్మారు. సహకరించి గెలిపించారు. పార్టీ జెండాయే నా అజెండా. పార్టీ అధినేత చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి లోకేష్‌ల ఆదేశానుసారం నియోజకవర్గంలో పార్టీని ముందుకు తీసుకెళ్లడమే నా బాధ్యత, ధ్యేయం. పార్టీ, కార్యకర్తలు, ప్రజలే నా ప్రయారిటీ. దీనికి మంచి ఉదాహరణ చెబుతాను. ఇటీవల మా పార్టీ డివిజన్ ఇన్‌ఛార్జిగా ఉన్న ఆటో డ్రైవర్ శ్రీను క్యాన్సర్ బారిన పడ్డాడని, చికిత్సకు డబ్బులు లేవని తెలిసిన వెంటనే విరాళాలు సేకరించి రూ.2 లక్షలు ఆ కుటుంబానికి అందజేశాను. నియోజకవర్గ పార్టీ చరిత్రలో ఒక కార్యకర్తకు ఇలా సహాయం చేసిన సందర్భమే లేదు. అలాగే శ్రీను మరణిస్తే స్వయంగా నేను ఆయన పాడె మోశాను. 14 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.45 లక్షలు ఇప్పించాను. ఇప్పటివరకు 32 చెక్కులు మంజూరు చేయించాను. నియోజకవర్గంలో రూ.42 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్ల పనులన్నింటినీ పార్టీ కార్యకర్తలకే అప్పగించాను. ఒకవిధంగా చెప్పాలంటే నేను కొందరివాడిని కాకపోగా.. అందరివాడి కంటే డబుల్ అందరివాడు స్క్వేర్ అని చెప్పుకోవాలి. డబుల్ కాదు పదిరెట్లు పెరిగినట్లు లెక్క. మరో విషయమేంటంటే.. గతంలో నాచుట్టూ పరిమితంగా ఉండేవారు. ఎమ్మెల్యే అయిన తర్వాత నావద్దకు వచ్చేవారు ఎన్నో రెట్లు పెరిగారు. అందరికీ సమయం ఇవ్వాలి. గతంలో కొద్దిమందికి కేటాయించిన సమయాన్నే ఇప్పుడు అందరికీ సర్దుబాబు చేయాల్సి వస్తోంది. దాంతో గతంలో నావద్ద ఎక్కువసేపు ఉండేవారు సహజంగానే తమకు గతం కంటే ప్రాధాన్యత తగ్గిపోయిందని, ఎమ్మెల్యే దూరమయ్యారని బాధపడటం సహజం. గతంలో నేను కేవలం నాయకుడినే. ఇప్పుడు ఎమ్మెల్యే అయ్యాను. ఆ హోదాలో ప్రభుత్వం, పార్టీ, కార్యకర్తలు, ప్రజలకు నా సమయాన్ని షేర్ చేయాల్సి ఉంటుంది. ఎవరు ఎక్కడి రమ్మన్నా వెళ్లాలి. అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనాలి. పార్టీ క్యాడర్, ప్రజలు ఈ విషయాలను గమనించి సహకరించాలి. ఎవరి నమ్మకాన్ని వమ్ము చేయను.



**సత్యం: మీ నియోజకవర్గం పరిధిలో పెట్రోల్ బంక్ నుంచి కొత్తరోడ్డు వరకు కల్వర్టులు ఉన్న చోట్ల విస్తరణ పనులు జరగలేదు కదా?**

**ఎమ్మెల్యే శంకర్:** రాగోలు, వాకలవలస ప్రాంతాలు కూడా నా నియోజకవర్గంలోకే వస్తాయి. రాగోలు అంతా పూర్తి అయ్యింది. అయితే శ్రీకాకుళం నగర పరిధిలో కోర్టు భవనాలు ఉన్నాయి. వీటిని తొలగించి విస్తరణ చేపట్టాలంటే హైకోర్టు నుంచి అనుమతి పొందాల్సి ఉంటుంది. అందుకు లేఖలు పెట్టించాం. యుటిలిటీ షిఫ్టింగ్‌కు అనుమతి తెప్పించేందుకు ప్రయత్నిస్తున్నాం. అంతేకాకుండా కోడి రామ్మూర్తి స్టేడియం పనులకు సంబంధించి పాత కాంట్రాక్టర్‌ను నిలిపివేసి కొత్తగా టెండర్లు పిలిచారు. ఇందులో పాత కాంట్రాక్టర్‌కే మళ్లీ టెండర్ ఖరారైంది. గతంలో పనులు పూర్తి చేయలేదు కాబట్టి, ఆయన సమర్థత మీద అనుమానంతో ఈ టెండర్‌ను పెండింగులో పడేశారు. నేను ఆ సమస్యను క్లియర్ చేసి రివర్స్ టెండరింగ్ ద్వారా అతనితోనే మళ్లీ పనులు చేయిస్తున్నాం. లేకపోతే ఆ పనులు ఐదేళ్లయినా అలాగే పెండింగులో ఉండిపోయేవి. రెండు ఫ్లోర్లు ఇప్పటికే వేశారు. గతంలో గ్యాలరీ లేకుండా చేస్తే ఇప్పుడు గ్యాలరీ ఏర్పాటు చేయిస్తున్నాం.

నర్సింగ్ కళాశాల విషయానికొస్తే.. గత ప్రభుత్వం కాంట్రాక్టర్‌ను టెర్మినేట్ చేసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు. కోవిడ్ సమయంలో మానవతా దృక్పథంతో పనులు చేపట్టమని ప్రభుత్వం కోరగా, మళ్లీ పనులు ప్రారంభించారు. అయినా బిల్లు ఇవ్వకపోవడంతో పనులు నిలిపివేయడంతో టెర్మినేట్ చేశారు. పనుల అంచనా విలువలను రూ.18 కోట్లకు సవరించి మళ్లీ టెండర్లు పిలవడానికి ప్రయత్నించగా పాత కాంట్రాక్టర్ కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నాడు. ఈ విషయం తెలుసుకుని పాత కాంట్రాక్టర్‌తో మాట్లాడితే పాత రేట్లకే పనులు చేయడానికి అంగీకరించారు. ఆ విషయాన్ని సీఎం, ఆరోగ్యశాఖ మంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అంగీకరింపజేశాను. కాంట్రాక్టర్ కూడా కోర్టులో కేసును విత్‌డ్రా చేసుకునేందుకు అంగీకరించారు. దీని వల్ల పనుల ప్రారంభానికి మార్గం సుగమం కావడంతోపాటు పాత రేట్లకే పనులు చేయడం వల్ల నిధుల ఆదా అయ్యేలా చేయగలిగాను.

కళింగపట్నం ఎత్తిపోతల పథకం నిర్మాణం దాదాపు పూర్తి అయ్యి విద్యుద్దీకరణకు అవసరమైన పరికరాలు వచ్చినా గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో పనులు జరగలేదు. చేసిన పనులకు రూ.20 లక్షల బిల్లులు పెండింగులో ఉండిపోవడంతో కాంట్రాక్టర్ పనులు నిలిపివేశారు. ఇది కాకుండా మరో రూ.89 లక్షల పనులు జరగాల్సి ఉన్నా గత ప్రభుత్వంలో జరగలేదు. ఈ దశలో కాంట్రాక్టర్‌ను టెర్మినేట్ చేయాలని ఇరిగేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ నిర్ణయించింది. అదే జరిగితే మళ్లీ కొత్త కాంట్రాక్టర్‌ను ఖరారు చేసి, వాళ్లు పనులు చేపట్టడానికి చాలా టైమ్ పడుతుంది. దీన్ని నివారించేందుకు నేను ఆ సంస్థ ఎండీని కలిసి మాట్లాడి ఒప్పించాను. దాంతో పనుల ప్రారంభానికి లైన్‌క్లియర్ అయింది. రెండు నెలల్లో పని పూర్తి అవుతుంది. 2500 ఎకరాలకు సాగునీరు అందుతుంది.

నగరంలో వాంబే కాలనీ వద్ద ఎస్టీబీ ప్లాంట్ పనులు నిలిచిపోతే కలెక్టర్‌తో మాట్లాడి పునరుద్ధరించేలా చేశాను. మిర్తిబట్టి పనులను కూడా మళ్లీ లైనులో పెట్టించాను. స్టేట్ హైవే నెం-1 కళింగపట్నం-శ్రీకాకుళం-పాలకొండ రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేసేందుకు ప్రతిపాదనలు పెట్టాం. ప్రధానమంత్రి కార్యాలయంలో అది పెండింగులో ఉంది. ఆమోదం లభిస్తే నిధులు అందుతాయి. బైపాస్ రోడ్డు నిర్మించకోవచ్చు.

శ్రీకాకుళం నగరంలో డ్రైనేజి వ్యవస్థను ఆధునికీకరించడానికి ప్రతిపాదనలు(డీపీఆర్) సిద్ధం చేశాం. రూ.22 కోట్లతో తాగునీటి పథకం పెండింగులో ఉంది.. దాన్ని కూడా స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాం. వారంలో టెండర్లు పిలుస్తారు. అమృత్ పథకం కింద మంజూరైన పదివేల ఇళ్లను వెనక్కి ఇచ్చేందుకు అధికారులు ప్రయత్నించగా, నేను చొరవ తీసుకుని వాటిని విలీన పంచాయతీలతోపాటు నగరంలోని పేదలకు ఇచ్చేందుకు సిద్ధం చేస్తున్నాం.

కాంప్రెహెన్సివ్ నాగావళి రివర్ డెపలప్‌మెంట్ ప్రాజెక్ట్(సీఎన్‌ఆర్‌డీపీ) పేరుతో నది వెనుక వైపు ట్రాక్ వేసి ట్రాఫిక్‌ను డైవర్ట్ చేసే పనులకు సంబంధించి సర్వే జరుగుతోంది.నగరంలో ప్రధాన కాలువల్లో సిల్ట్ తీయించాం. వాంబే కాలనీల్లో సెప్టిక్ ట్యాంకులు క్లీన్ చేయించాం. వైకాపా ప్రభుత్వ హయాంలో 88 పనులకు టెండర్లు ఖరారు చేసినా ఆ ప్రభుత్వంపై అపనమ్మకంతో కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించలేదు. మేం వచ్చిన తర్వాత వారందరినీ పిలిపించి మాట్లాడి పనులు చేపట్టేందుకు ఒప్పించాం. ఇప్పటికే 52 పనులు పూర్తి అయ్యాయి. మిగిలిన పనులు త్వరలో పూర్తి కానున్నాయి. రథసప్తమి సందర్భంగా నగరం సుందరీకరణలో భాగంగా పెదపాడు రోడ్డును విస్తరించాం. పొట్టిశ్రీరాములు జంక్షన్ నుంచి అరసవల్లి వరకు రోడ్డును బ్యూటిఫికేషన్ చేసి సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేశారు. పాలకొండ రోడ్డు పొడవునా సెంటర్ డివైడర్లు, లైటింగ్ కొత్తగా పెట్టించాం. నగరం నడిబొడ్డులో ఉన్న మహిళా జూనియర్ కళాశాలలో 1470 మంది విద్యార్థినులు ఉండగా ఏడు క్లాస్‌రూములే ఉన్నాయి. దాంతో వారు పడుతున్న ఇబ్బందులను స్వయంగా వెళ్లి పరిశీలించాను. ఆ తర్వాత కలెక్టర్‌ను కలసి పరిస్థితి వివరిస్తే ఆయన సీఎస్‌ఆర్ ఫండ్స్ నుంచి రూ.70 లక్షలు ఇవ్వడంతో ఐదు క్లాస్ రూముల నిర్మాణం జరుగుతోంది. ఇక హాస్టల్ వ్యవస్థ సరిలేదంటే దాన్ని కూడా సరిచేశాం. రోడ్లు వేయించి డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయిస్తున్నాం. అలాగే పబ్లిక్‌కు నాలుగు, కళాశాల విద్యార్థినులకు నాలుగు.. మొత్తం ఎనిమిది బాత్‌రూములు కట్టిస్తున్నాం. గార, శ్రీకూర్మం పీహెచ్‌సీ భవనాల ఆధునికీకరణ పనులను చెరో రూ.50 కోట్లతో చేయిస్తున్నాం. శ్రీకూర్మంలో అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనాల నిర్మాణానికి రూ.1.53 కోట్లతో టెండర్లు ఖరారు చేయగా పనులు కూడా ప్రారంభమయ్యాయి. డైట్ కళాశాలలో పీఎంశ్రీ పథకం కింద రూ.2.50 కోట్లతో ఇప్పటికే ఒక భవన నిర్మాణం పూర్తి కాగా.. మరో రూ. ఏడు కోట్లు మంజూరుయ్యాయి. ఈ నిధులతో చేపట్టే పనుల శంకుస్థాపనకు మంత్రి లోకేష్‌ను ఆహ్వానించాం. ఆయన త్వరలో రానున్నారు. శ్రీకాకుళం నగరం చుట్టూ అవుటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ప్రస్తుతం ప్రభుత్వం వద్ద నిధుల సమస్య ఉంది. దాన్ని అధిగమించి ఈ పనులు ఎలా చేపట్టాలన్నది ఆలోచిస్తున్నాం. నగరంలోని రామలక్ష్మణ జంక్షన్ నుంచి డే అండ్ నైట్ రోడ్డును విస్తరించాలని స్థానికులు నన్ను కలిసి కోరారు. ఆ మేరకు దానికి రోడ్డు డెవలప్‌మెంట్ ప్లాన్(ఆర్డీపీ) రెడీ చేశాం. ఈ ప్రాజెక్టుకు రూ.12 కోట్లు అవసరమవుతాయని అంచనా వేసి ప్రభుత్వానికి లేఖ రాశాను. ఇలీసుపురంలోని రైతుబజారు నుంచి బొందిలీపురం మీదుగా పాత ఏసీబీ ఆఫీసు వరకు రోడ్డును 60 అడుగులకు విస్తరించాలని ప్రతిపాదించాం. దీనికి అవసరమయ్యే రూ.7 కోట్లకు సుడా సహకరిస్తుంది. శ్రీకాకుళం రూరల్, గార మండలాల్లో రోడ్ల నిర్మాణాలకు ఇంతకుముందు రూ.42 కోట్లు అందగా, ఇటీవల మరో రూ.20 కోట్లు అందాయి. ఈ నిధులతో ఇప్పటికే 30 కి.మీ. సీసీ రోడ్లు నిర్మించాం. మరో 30 కి.మీ. మేర రోడ్ల నిర్మాణాలకు సన్నాహాలు చేస్తున్నాం. నియోజకవర్గంలో ఒక కి.మీ. నిడివి ఉన్న రోడ్లను రూ.20 కోట్ల ఉపాధి హామీ నిధులతో బీటీ రోడ్లుగా మారుస్తున్నాం.

**సత్యం: కిష్టప్పేట సర్పంచ్‌గా ఉన్నప్పుడు, ఎన్నికల ముందు, తర్వాత సాల్ట్ అండ్ పెప్పర్ గెడ్డంతో కనిపించేవారు. ఇప్పుడు క్లీన్ షేవ్‌తో కనిపిస్తున్నారు. ఇలా మారమని ఎవరైనా సలహా ఇచ్చారా?**

**ఎమ్మెల్యే శంకర్:** సాల్ట్ అండ్ పెప్పర్ కాదు. సాల్ట్ ఎక్కువైంది. గతంలో గెడ్డానికి కలర్ వేయమని కొందరు సలహా ఇచ్చారు. మరికొందరు గెడ్డం తీసి చూడమని సలహా ఇచ్చారు. రాజకీయాల్లోకి రాకముందు రెండున్నరేళ్ల క్రితం వరకు క్లీన్ షేవ్‌తో టక్, బూట్లతో తిరిగేవాడిని. అంతకుముందు విద్యార్థిగా ఉన్నప్పుడు సినీనటుడు జె.డి.చక్రవర్తి మాదిరిగా గెడ్డంతో ఉండేవాడిని. మళ్లీ రాజకీయాల్లోకి వచ్చాక తీరక లేక గెడ్డం పెంచాను. ఇప్పుడది తీసేశాను అంతే. ఇంకేంలేదు.

**సత్యం: ఎన్నికై తొమ్మిది నెలలైనా మీ ఇంటి వద్ద, కార్యాలయం వద్ద జనం వెల్లువెత్తుతున్నారు. రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే కార్యాలయం వద్ద లేనివిధంగా మీ కార్యాలయం వద్దే ఎందుకు ఇంత టైట్ షెడ్యూల్, రద్దీ?**

**ఎమ్మెల్యే శంకర్:** అదే అర్థం కావడం లేదు. అయితే ఒకటి మాత్రం నిజం. ప్రజలకు చాలా సమస్యలు ఉన్నాయి. భూముల రీసర్వే వల్ల రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాస్‌బుక్కుల కోసమే ఎక్కువమంది వస్తున్నారు. ఇక పెన్షన్ దరఖాస్తులు అధిక సంఖ్యలో పెండింగులో ఉండిపోయాయి. వాటితోపాటు ఇళ్లు కావాలని, రుణాల మంజూరు చేయించాలని కోరుతూ పెద్దసంఖ్యలో వస్తున్నారు. కిష్టప్పేట సర్పంచ్‌గా ఉన్నప్పటి నుంచి ప్రజలకు అందుబాటులో ఉండటం అలవాటు. ఇప్పుడూ అదే కొనసాగిస్తున్నాను. అందువల్లే ప్రజలు పెద్దసంఖ్యలో తరలివస్తున్నారు. రాబోయే మూడు నెలల్లో రీసర్వే సమస్యలపై దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను. నగరంలోని కంపోస్ట్ కాలనీ, కిల్లిపాలెం తదితర ప్రాంతల్లో ఎస్సీ, బీసీలకు ఇళ్లు ఇచ్చినా పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వలేదు. ఈ సమస్యను ఇటీవలి అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాను. రెవెన్యూ మంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లగా ఆయన కలెక్టర్‌తో మాట్లాడారు. త్వరలో వారందరికీ పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడమో లేదంటే ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 30లో పేర్కొన్న విధంగా 150 గజాల వరకు ఇళ్లు నిర్మించుకున్న వారిని క్రమబద్ధీకరించడమో చేస్తాం.

**సత్యం: మొదటినుంచీ ఉన్న తమకు ప్రాధాన్యత తగ్గిపోయిందని పాతవారు, కొత్తగా వచ్చిన తమకు తగిన ప్రాధాన్యత లభించడం లేదని కొత్తవారు అసంతృప్తితో ఉన్నారని పార్టీలో చర్చ జరుగుతోంది?**

**ఎమ్మెల్యే శంకర్:** ఈ ప్రచారం, అసంతృప్తి కొంత నిజమే. కానీ అది అపోహే. ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో ఎన్నడూ లేనంత మెజారిటీతో గెలిచాను. అందర్నీ కలుపుకుపోవాలనే చూస్తున్నాను. కానీ సమయం కుదరడంలేదు. త్వరలోనే అన్నీ సర్దుకుంటాయి.

**సత్యం: మీ పార్టీ లేదా ప్రతిపక్ష పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అరసవల్లి, పెదపాడు ప్రాంతాల్లో అక్రమణల జోలికి వెళ్లలేదు. గతంలో మీ పార్టీ ఎమ్మెల్యే అరసవల్లిలోనే నివాసం ఉంటే.. ప్రత్యర్థి పార్టీ ప్రభుత్వంలో మంత్రి పెదపాడులో ఉండేవారు. కానీ వారు చేయని సాహసం మీరు చేసి ఆక్రమణలు తొలగించారు. ఓట్లు పోతాయన్న భయం లేదా?**

**ఎమ్మెల్యే శంకర్:** ఓట్లు పోతాయన్న భయం లేదు గానీ వ్యతిరేకత వస్తుందనుకున్నాను. కానీ మంచి పని చేయాలని భావించాను. నా ప్రయత్నానికి రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు పూర్తిగా సహకరించారు. రోడ్లు విస్తరించాలంటే పలు భవనాలు తొలగించాల్సి ఉంటుందని సూచించారు. దాంతో ముందుకెళ్లగలిగాను. అరసవల్లి నిర్వాసితులకు ప్రసాద్ స్కీం కింద పునరావాసం కల్పిస్తామని హామీ ఇస్తే నమ్మి సహకరించారు. ఇటీవల ఆ ప్రాంతంలో పర్యటించినప్పుడు స్థానికులందరూ నా చుట్టూ గుమిగూడి ఆనందం వ్యక్తం చేశారు. ఈసారి రథసప్తమి ఉత్సవాల్లో గతంలో కంటే రెట్టింపు స్థాయిలో వ్యాపారాలు జరిగాయని వెల్లడించారు. అలాగే పెద్దపాడు ప్రజల ఆహ్వానం మేరకు గతంలో ఆ గ్రామంలో పర్యటించాను. ఆ సందర్భంగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, తామంతా సహకరిస్తామని గ్రామ పెద్దలు భరోసా ఇచ్చారు. దాంతో అక్కడ పనులు చేపట్టగలిగాం. ఇదేవిధంగా శ్రీకాకుళం నగరంలో మరికొన్ని రోడ్ల విస్తరణ చేపట్టాలని ఆలోచన ఉంది. ప్రజలు అందుకు సహకరించాలి.

Printed by N.V.S. prasad, at Srikakulam and published by SATYAM PRINTERS, plot No. 8, Santamma colony, Srikakulam- 532001, Andhrapradesh on behalf of SANCHALANA SAYANKALA PATRIKA SATYAM, Srikakulam. Editor N.V.S. Prasad, Srikakulam, Andhra Pradesh. APTEL No. 2005/17967. Postal Reg. No. D/RNP/SKL-12/12-15.

# ఎందరు టార్చర్ పెట్టినా.. నేను టార్చ్‌బేరర్‌నే!



**సత్యం: ఎమ్మెల్యే అయిన తర్వాత శంకర్ బాడీ లాంగ్వేజ్ మారింది, మాట తీరు, యాటిట్యూడ్ మారిందంటే మీరేమంటారు?**

**ఎమ్మెల్యే శంకర్:** వేషం కొంత మారింది గానీ మాటతీరు, బాడీ లాంగ్వేజ్, నా నడవడిక ఎప్పటికీ మారవు. డ్రెస్ కోడ్ మార్చమని, గెడ్డం తీసేయమని, వాహనం మార్చమని పలువురు సలహా ఇచ్చారు. ఆ ప్రకారం గెడ్డం తీసేశాను. డ్రెస్ కొంత మారింది అంతే. నడవడిక విషయంలో ఒక అడుగు వెనక్కి తగ్గే ఉంటాను. 2001 నుంచి ప్రజలతోనే ఉన్నాను. ఇరవయ్యేళ్ల కష్టానికి ఫలితం ఈ ఎమ్మెల్యే పదవి. ప్రజల ఆదరణతోనే ఇది సాధ్యమైంది. అందువల్ల వారిని విస్మరించే సమస్యే లేదు. నిరంతరం ప్రజలతోనే ఉంటాను. అర్ధరాత్రి పిలిచినా వస్తాను.

**సత్యం:ఫోన్ చేస్తే స్పందించరన్న విమర్శ మీపై ఉంది?**

**ఎమ్మెల్యే శంకర్:** రకరకాల కారణాల వల్ల వెంటనే ఎత్తలేకపోవచ్చు. కానీ తర్వాత పలువురికి కాల్ బ్యాక్ చేసి మాట్లాడుతుంటాను. నేనూ మనిషినే. పైగా ఎమ్మెల్యేని కూడా. యాభయ్యో వందో ఫోన్ కాల్స్ వస్తే అటెండ్ కావచ్చు. కానీ 300, 400 కాల్స్ వస్తే అన్నింటికీ వెంటనే సమాధానం చెప్పగలమా? పైగా అసెంబ్లీ సమావేశాల్లో, ముఖ్యమైన ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉన్నప్పుడు ఫోన్ కాల్స్ ఎత్తడం సాధ్యం కాదన్నది తెలిసిందే. అయితే ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేశాను. కాల్ డైవర్షన్ పెట్టి నాకు వచ్చే ఫోన్ కాల్స్‌ను ఎప్పటికప్పుడు అటెండ్ అయ్యేందుకు ఒక మనిషిని ప్రత్యేకంగా పెట్టాను. ఇప్పుడు నాకు వచ్చే ప్రతి ఫోన్ కాల్‌ను ఆయన మాట్లాడుతున్నారు.

**సత్యం: ఇంతకుముందు మీరు చెప్పిన పనులన్నీ పెండింగులో ఉన్న విషయాన్ని గతంలోనే గుర్తించారా? ఎమ్మెల్యే అయ్యాక గుర్తించారా?**

**ఎమ్మెల్యే శంకర్:** గతంలోనే దీర్ఘకాలిక సమస్యలను గుర్తించాను. కానీ ఎమ్మెల్యే అయ్యాక వాటి లోతుల్లోకి వెళితే తప్ప వాటి వెనుక కారణాలు, గతంలో ఉన్న నేతల నిర్లక్ష్యం తెలిసి వచ్చాయి. దాంతో ప్రతి పెండింగ్ సమస్యపై వేర్వేరుగా సంబంధిత అధికారులు, ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి సమస్యలు పరిష్కరించి మళ్లీ ఆ పనులపై పట్టాలపైకి ఎక్కించగలిగాను. లేనిపక్షంలో ఈ పనులు ఎప్పటికీ పరిష్కారానికి నోచుకునేవి కావేమో! నర్సింగ్ కళాశాల పాత కాంట్రాక్టర్‌తో కోర్టు కేసును ఉపసంహరింపజేసి తిరిగి అతని చేతే రెండు మూడు రోజుల్లో పనులు చేపట్టేలా చేయడమే నా విజయాలకు నిదర్శనం. అలాగే శ్రీకాకుళం నగరంలో ఇంతవరకు 133 కేవీ సబ్‌స్టేషన్ లేకపోవడం విచారకరం. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. త్వరలో ఏర్పాటు చేయనున్నారు.

**సత్యం: మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి ఎన్నికైన ఎమ్మెల్యేలందరిలోనూ మీకే అసెంబ్లీలో ఎక్కువ మాట్లాడే అవకాశం లభించినట్లుంది కదా?**

**ఎమ్మెల్యే శంకర్:** అదేం లేదు. చాలామందికి మంచి అవకాశాలు లభించాయి. ఇంకా చెప్పాలంటే నాకే తక్కువ అవకాశం లభించింది. కేవలం ఒకే క్వశ్చన్ అడిగే అవకాశం వచ్చింది. అయితే దానికి సమాధానం చెప్పాల్సిన మంత్రి పవన్‌కల్యాణ్ అనారోగ్యంతో హాజరుకాకపోవడంతో ఆ క్వశ్చన్‌ను వాయిదా వేశారు. కాగా జీరో అవర్, స్వల్పకాలిక అంశాల ప్రస్తావన, బడ్జెట్‌పై చర్చ, డిమాండ్లపై చర్చ వంటి సందర్భాల్లో చొరవ తీసుకుని వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీ దృష్టికి తెచ్చేందుకు ప్రయత్నించాను. ఇంకా చాలా అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించాల్సి ఉంది.

**సత్యం: అధికారులను ఓవర్‌టేక్ చేస్తున్నారు, దురుసుగా మాట్లాడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి?**

**ఎమ్మెల్యే శంకర్:** ఇది అవాస్తవం. పనులు జరగాలన్న ఉద్దేశంతో కొన్ని సందర్భాల్లో గట్టిగా మాట్లాడి ఉండవచ్చు. ముఖ్యంగా పోలీసు, రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులతో గట్టిగానే వ్యవహరించాను. అయితే ప్రజలకు పనికొచ్చే పనులు, సమస్యల విషయంలోనే తప్ప వ్యక్తిగతంగా దురుసుగా ప్రవర్తించే నైజం నాది కాదు. మున్సిపల్ కమిషనర్‌తో కానీ, కలెక్టర్‌తో కానీ ఏనాడూ హార్ష్‌గా మాట్లాడలేదు. శ్రీకాకుళంలో 133 కేవీ సబ్‌స్టేషన్ గురించి తొమ్మిది నెలలుగా చెబుతున్నాను. కానీ పని జరగడంలేదు. గట్టిగా మాట్లాడితే తప్ప అధికారుల్లో చలనం రాలేదు. ఇప్పుడు దాన్ని లక్ష్మీ టాకీస్ రోడ్డులో పెట్టడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అలాగే నర్సింగ్ కళాశాల నిర్మాణం నిలిచిపోయి ఏళ్లు గడుస్తున్నా ఏపీఎంఐడీసీ ఈఈ ఏం చేస్తున్నారో అర్థం కాలేదు. ఇటువంటి వారితో కాస్త గట్టిగా మాట్లాడకపోతే పనులు జరగవు. మున్సిపల్ డీఈపై కేకలు వేశాననడం వాస్తవం కాదు. సరదానే మాట్లాడాను. ఆయన ఎంఈ అయ్యారు. ఆ జోష్‌లో ఉన్నారు. ఒక కాంట్రాక్టర్‌ను తొలగించాల్సి ఉంది. కానీ ఆ పని చేయడంలేదు. ఆ విషయమే నిక్కచ్చిగా మాట్లాడాను. అలాగే డ్వామా పీడీ, నేను సరదాగా మాట్లాడుకున్న అంశాలపై వ్యతిరేక ప్రచారం జరిగింది.

**సత్యం: ప్రజాప్రతినిధి అయిన మీపైనే ఫిర్యాదు చేస్తానని ఒక అధికారి అంటే.. దాన్ని ఎలా తీసుకోవాలి?**

**ఎమ్మెల్యే శంకర్:** ఆ మాట ఆయన సరదాగా అన్నారు. సీరియస్‌గా అంటే నేను ఊరుకుంటానా? పనులు జరగడమే నాకు ముఖ్యం, ప్రజలకు ఇబ్బంది కలగకూడదు. ఆ ధ్యేయంతోనే కొన్ని సందర్భాల్లో కొందరు అధికారులతో హార్ష్‌గా మాట్లాడి ఉండవచ్చు. పనుల్లో స్పీడ్ పెంచేందుకు అన్ని శాఖల సిబ్బందితో సమీక్షలు నిర్వహిస్తున్నాను. మరో ఆరు నెలల్లో స్పష్టమైన మార్పు చూపిస్తాను.

**సత్యం: ఇన్ని పథకాల పేర్లు, నిధుల అంకెలు ఆశువుగా చెప్పేస్తున్నారు. ఇవన్నీ.. కనీసం వీటిలో పెద్ద ప్రాజెక్టులైనా ఎప్పటికి పూర్తి అవుతాయో చెప్పగలరా?**

**ఎమ్మెల్యే శంకర్:** అవుటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్), సీఎస్పీ రోడ్డు, సీఎన్ఆర్డీపీ పనులు తప్పించి మిగిలిన పనులన్నీ ఏడాదిలోపు పూర్తి అవుతాయి. ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేశాం. రాష్ట్ర ప్రభుత్వంలో నిధులకు ఇబ్బంది ఉన్నా శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డు విస్తరణకు అడిగిన వెంటనే సీఎం చంద్రబాబు రూ.16 కోట్లు ఇవ్వడం రాష్ట్రంలోనే రికార్డు. నగరంలోని పురాతన డచ్ బిల్డింగ్‌ను అభివృద్ధి చేసి రిక్రియేషన్ సెంటర్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నాం. ప్రసాద్ స్కీం కింద అరసవల్లి అభివృద్ధికి రూ.200 కోట్లతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాం. శ్రీకూర్మం దేవస్థానంలో పుష్కరిణి అభివృద్ధికి ఇండిగో సంస్థ నుంచి కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు రూ. 10 కోట్లు ఇప్పించారు. త్వరలో మరో రూ.10 కోట్ల సీఎస్ఆర్ నిధులు అందనున్నాయి.

రాష్ట్ర పండుగ చేయడం వల్ల అరసవల్లికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వస్తోంది. భక్తులు పెరుగుతున్నారు. టూరిజం హబ్‌గా మారుతుంది. చరిత్రలోనే తొలిసారి ఈసారి ఉత్సవాలకు రూ.1.75 కోట్ల విరాళాలు రావడమే దీనికి నిదర్శనం. అలాగే 1.50 కేజీల బంగారం, 16 కేజీల వెండి విరాళంగా ఇస్తామంటూ కొందరు భక్తులు లేఖ రాశారు. ఇదే కాకుండా టూరిజం అభివృద్ధిలో భాగంగా 2016లో సీఎంగా ఉన్న చంద్రబాబు క్రూయిజ్ షిప్పులు నిలిచేలా పాసింజర్ జెట్టీ ఏర్పాటును ప్రతిపాదించగా, కేంద్రంగా దానికి రూ.10 కోట్లు మంజూరు చేసింది. కానీ గత వైకాపా ప్రభుత్వం వాటిని వినియోగించుకోలేదు. ఇటీవల కేంద్రం ఈ నిధులు కావాలా, వద్దా అంటూ మరో లేఖ రాసింది. ఈ విషయం తెలుసుకుని సీఎం ద్వారా మాట్లాడించి డీపీఆర్ ఇచ్చాం. నాగావళి, వంశధార నదీ ప్రవాహాలను డైవర్ట్ చేయడం వల్ల బీచ్ వాష్ అవుట్ అయిపోయింది. వేట చేయలేని పరిస్థితి ఏర్పడింది. దీనిపై ఇటీవలే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సంస్థ ఎండీ కూర్మనాథ్‌ను కలసి పరిస్థితిని వివరించాను. పునరుద్ధరణ పనులు మంజూరు చేయించాను. శ్రీకాకుళం నియోజకవర్గంలో తీరం వెంబడి ఏడు గ్రామాలు, 35వేల మంది ఉన్నారు. వీరిలో చాలామంది గుజరాత్, తమిళనాడు, కేరళ, కర్నాటక ప్రాంతాలకు జీవనోపాధి కోసం వలసపోతున్నారు. వీరికి స్థానికంగానే ఉపాధి కల్పించేలా పీజీపేటలో మినీ జెట్టీ మంజూరు చేయించాను.



---

# మా సమస్యలు పరిష్కరించండి

- **ఎండీయూ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రౌతు సూర్యనారాయణ**
- **రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నారాయణ**
- **ఉన్నతాధికారుల దృష్టికి ఎండీయూ ఆపరేటర్లు సమస్యలు**



(సత్యంన్యూస్, విజయవాడ)

రాష్ట్రంలో ఎండీయూ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అసోసియేషన్ తరపున రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రౌతు సూర్యనారాయణ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ పరిష్కరించాలని కోరుతూ వినతి అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఆపరేటర్ రూ.8,400 వేతనం నుంచి వెహికల్ ఇన్సూరెన్స్ కోసం తీసుకున్నారని, అధికారులు దృష్టికి తీసుకువెళ్లి గత నాలుగేళ్లుగా ప్రభుత్వం చెల్లిస్తున్న మాదిరిగానే ఇన్సూరెన్స్ అమౌంట్‌ని ఈ ఏడాది కూడా ప్రభుత్వం చెల్లించి ఆపరేటర్లను ఆదుకోవాలని మంత్రికి వివరించారు. సాంకేతిక కారణాలతో 9,260 వెహికల్స్ గాను సుమారు 7500 పైచిలుకు వాహనాలకు ఇప్పటివరకు ఫిట్నెస్ చేయించుకోలేదని, వాటికి సంబంధించిన పెనాల్టీగా సుమారు రూ.9200 వరకు పడుతుందని, ఆ పెనాల్టీ అమౌంట్‌ని తగ్గించి ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు. కొన్ని జిల్లాల్లో 12వ తేదీ వరకు జీతాలు చెల్లించడం లేదని, హెల్పర్స్‌కి అమౌంట్ ఇవ్వలేక వెహికల్ మెయింటినెన్స్ చేయలేక ఎండీయూ ఆపరేటర్స్ చాలా బాధలు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రితో పాటు ఆ శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్‌ను, సివిల్ సప్లై డైరక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సామూన్‌లను మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. వారంతా సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంపై రౌతు సూర్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో శ్రీకాకుళం జిల్లా ఎండీయూ ఆపరేటర్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ హేమంత్, జాయింట్ సెక్రెటరీ వాసు తదితరులున్నారు.




# కంచె లెక్కకు ఏడు నెలలు..

# రాజకీయమే అడ్డంకి

- **పనంతా కలిపితే రూ.1.50 లక్షల లోపే**

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

**శ్రీకాకుళం రూరల్ మండలం భైరిలో ఉన్న 25 సెంట్ల పంచాయతీ స్థలం చుట్టూ రూ.1.40 లక్షలతో ఇనుప ముళ్లకంచె తిప్పడానికి రాజకీయం అడ్డు తగులుతుందంటే నమ్మశక్యం కాదు. కోట్లాది రూపాయల పనులైతే పంచాయతీ సర్పంచ్‌గా ఉన్న వైకాపా నేతలు గానీ, ఎంపీపీగా ఉన్న వైకాపా ప్రతినిధి గానీ డబ్బులు తినేస్తారన్న భావనతో పనులను అడ్డుకొనివుంటే ఒక లెక్క. కేవలం రూ.1.40 లక్షలు ఖర్చు చేసి ఆక్రమణలకు గురి కాకుండా ఇనుప కంచె తిప్పాలంటూ పంచాయతీ తీర్మానిస్తే, దాని ఎస్టిమేషన్ వేయడానికి సంబంధిత జేఈ ఏడు నెలల నుంచి స్థలం వద్దకు రావడంలేదు. కారణం.. ఈ ప్రాంతంలో ఉన్న తెలుగుదేశం నేతలు వెళ్లొద్దని అధికారుల మీద ఒత్తిడి తేవడమేనని తెలుస్తుంది. వివరాల్లోకి వెళితే..**



భైరిలో 25 సెంట్ల స్థలంలో ఓ గుమ్మి ఉండేది. గ్రామంలో వాడుక నీరును ఇందులోకి మళ్లించేవారు. అయితే ఆ తర్వాత కాలంలో కాలువలు నిర్మించి, దాని ఔట్‌లెట్‌ను దగ్గర్లో ఉన్న నదిలోకి ఇవ్వడం వల్ల గుమ్మి ఖాళీగా మిగిలిపోయింది. దీన్ని కప్పించి, దీనిలో రూ.5 లక్షల ఖర్చుతో రచ్చబండ, పార్కు నిర్మించాలని మండలపరిషత్ పాలకులు భావించారు. అయితే అంత కంటే ముందు ఈ స్థలం ఆక్రమణలకు గురికాకుండా చుట్టూ ఇనుప కంచె తిప్పాలని, అందుకు రూ.1.40 లక్షలు ఖర్చవుతుందని భావించారు. ఇందుకు సంబంధించి ఈవోపీఆర్‌డీ, పంచాయతీ రాజ్ జేఈ పాలనాపరమైన అనుమతులు ఇవ్వాలి. అలా ఇవ్వకుండా స్థానిక టీడీపీ నేత అడ్డుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది.







# చైనా నిశ్శబ్ద విప్లవం నియూ

## .... తెలుసుకోవాల్సిన డెయిరీ గాడ్ ఫాదర్ స్టోరీ!

**మంగోలియాలో పేదరికంలో పుట్టి తల్లిదండ్రులు వదిలించుకున్న ఆ పిల్లవాణ్ని కేవలం ఓ ఆరు వందల రూపాయలకు కొనుగోలు చేశాడు చైనాకు చెందిన ఓ రైతు. అప్పుడు ఆరువందలకు కొనుక్కున్న ఆ బుడతడే.. ఇప్పుడు చైనాలో మిల్క్ డెయిరీ గాడ్‌ఫాదర్‌గా ఉద్భవించాడు. కటిక దరిద్రం తనను కన్న తల్లిదండ్రులు వదిలించునేలా చేస్తే.. 600 రూపాయలకు తనను కొనుగోలు చేసిన పెంపుడు తండ్రికి దత్తపుత్రుడై పేరు నిలబెట్టాడు. అంతేనా..? ఏకంగా ఇప్పుడు అక్షరాలా 3,400 కోట్ల ఆర్థిక సామ్రాజ్యాన్నే సృష్టించాడు. చైనా మార్నింగ్ పోస్ట్ ఆకాశానికెత్తుతూ రాసిన ఓ రైతు సక్సెస్ స్టోరీ ఇది.**





### నిశ్శబ్ద విప్లవంలా నియు పేరు!

నియు జెన్నెంగ్ ఈ పేరొక నిశ్శబ్ద విప్లవం. 50 యువాన్లకు అంటే ఆరు వందల రూపాయలకు అమ్ముడుపోబడిన బుడతడు ఎదిగిన తీరుకు ఓ దృశ్యరూపం. చైనా నుంచి జకార్తా వీధుల వరకూ విస్తరించి బిలియన్ యువాన్ల సామ్రాజ్యానికి అధిపతైన ఓ పాడి రైతు ఆదర్శకథ.

### పనిచేసిన కంపెనీనే సవాల్ చేసి పైపైకి!

మెంగ్నియు.. చైనాలోని అతి పెద్ద పాల డెయిరీల్లో ఇదొకటి. ఈ డెయిరీ వ్యవస్థాపకుడే నియు జెన్నెంగ్. ఆగ్నేయాసియాలో అత్యంత ప్రజాదరణ పొందిన ఐస్‌క్రీమ్స్‌గా మెంగ్నియు పేరిప్పుడక్కడ మార్మోగుతోంది. మంగోలియా నియు పుట్టిన దేశం. నియు పుట్టగానే కనీసం కొడుకును కూడా సాకలేని కటిక దరిద్రం అనుభవిస్తున్న తల్లిదండ్రులు బిడ్డను అమ్మకానికి పెట్టారు. ఎవరైనా పిల్లల్లేనివారుగానీ, పిల్లలపైన అమితప్రేమ కలిగినవారుగానీ తమ పిల్లవాణ్ని కొంటే జస్ట్ 50 యువాన్లకు బిడ్డణ్ని అమ్మడానికి సిద్ధపడ్డారు. అలా ఓ పశువుల రైతు కంట పడ్డాడు నియు. సరిగ్గా 7 యూఎస్ డాలర్స్.. అంటే 50 యువాన్లిచ్చి నియును సదరు పశువుల రైతు కొనుగోలు చేశాడు. అయితే, తనను దత్తత తీసుకున్న తండ్రి జీవితం కూడా అంతేమీ బాలేకుండాపోయింది. చైనాలోని రాజకీయాల్లో చిక్కుకుని తన ఆస్తులనూ కోల్పోయాడు. ఆ సమయంలో నియుకు పొట్ట గడవాలంటే ఏదైనా పని చేయాల్సిందే. చైనాలో వీధులూడ్చి డబ్బు సంపాదించుకున్నాడు. అదే సమయంలో అలా జీవితం గడుస్తుండగానే దత్తత తీసుకున్న పెంపుడు తల్లిదండ్రులిద్దరూ మరణించారు. దాంతో మళ్లీ యుక్తవయస్సులోనే నియూ ఒంటరిగా అనాథలా బతకాల్సి వచ్చింది.

### ఓ పాలడెయిరీలో వాష్ మ్యాన్‌గా మొదలై!

1983లో ఓ పాల డెయిరీలో నియూకు బాటిల్స్ వాషింగ్ మ్యాన్ ఉద్యోగం లభించింది. ఆ డెయిరీ పేరు యిలీ. అది చైనాలోని పాల ఉత్పత్తి కేంద్రాల్లో ఆ తర్వాత కొద్దికాలానికే నంబర్ వన్ పొజిషన్‌కు చేరుకుంది. బాటిల్స్ వాషింగ్ చేస్తూ పొట్ట పోసుకుంటున్న కంపెనీలోనే.. అంచెలంచెలుగా ఎదిగాడు. వర్క్‌షాప్ డైరెక్టర్ అయ్యాడు. తన అనుభవం మేనేజ్మెంట్‌ను ఇంప్రెస్ చేసింది. 1992 నాటికి ఉత్పత్తి కార్యాకలాపాలను పర్యవేక్షించే వైస్‌చైర్మన్ స్థాయికెదిగాడు. నియూ వార్షిక జీతం ఏకంగా ఒక మిలియన్ యువాన్.. అంటే ఇండియన్ కరెన్సీలో సుమారు 1,19,95,000 వరకూ ఎగబాకింది. అదిగో అదే నియూ ఆత్మవిశ్వాసాన్ని కనబర్చే మొట్టమొదటి సక్సెస్ స్టోరీ.

తాను ఉన్నత పదవిలో ఉన్నప్పటికీ.. యిలీ డెయిరీలో నెలకొన్న అంతర్గత రాజకీయాలు, కొన్ని వివాదాల కారణంగా నియు ఆ డెయిరీలో తన ఉద్యోగాన్ని వదిలిపెట్టాడు. కానీ, పాడి ఉత్పత్తుల్లో తనకున్న అనుభవాన్ని మాత్రం విడిచిపెట్టలేదు. 1999లో 10 మిలియన్ యువాన్.. అంటే సుమారు 12 కోట్ల రూపాయల మూలధనంతో మెంగ్నియు డెయిరీని తానే స్వయంగా ప్రారంభించాడు. అప్పటికే తాను ఛాలెంజ్ చేసి వైదొలిగిన కంపెనీ యిలీ ఆస్తులు ఏడాదికి 14వేల కోట్లకు పైగా ఆదాయాన్ని రాబడుతున్న రోజులవి. అలాంటి సమయంలో దానికి సవాల్ విసురుతూ మెంగ్నియు డెయిరీని స్థాపించడం నిజంగా ఓ సాహసోపేతమైన చర్యే.

నియు.. గ్రామీణ మార్కెట్స్‌పై ఫోకస్ చేశాడు. స్థానిక మాండలికాలను అర్థం చేసుకునేందుకు యత్నించాడు. అక్కడి స్థానిక పోటీ ధరలపై ఆరా తీశాడు. అలా ఉత్పత్తి ఓవైపు చేస్తూనే.. అంతకు మించి మార్కెటింగ్ స్ట్రాటజీస్ పైన అధ్యయం చేశాడు. సరిగ్గా 2004 నాటికి మెంగ్నియు 7.2 బిలియన్ యువాన్లు.. అంటే 8 వేల కోట్ల 43 వేల లక్షలకుపైగా వార్షికాదాయాన్ని ఆర్జించే స్థాయికి ఎదిగింది. అలా సరిగ్గా ఏడాది తిరక్కుండానే మెంగ్నియు.. యిలీ పాల ఉత్పత్తుల మార్కెట్‌ను అధిగమించి అగ్రశ్రేణి మిల్క్ బ్రాండ్‌గా అవతరించింది.

### ఆగ్నేయాసియాలో పాల ఉత్పత్తులతో పైపైకి!

చైనాలో మెంగ్నియు సక్సెస్ తర్వాత నియు.. ఆగ్నేయాసియా వైపు దృష్టి సారించాడు. ముఖ్యంగా ఇండోనేషియా మార్కెట్‌ను స్టడీ చేసిన నియు.. అక్కడ తన మిల్క్ బై ప్రోడక్టైన ఐస్ క్రీమ్స్‌కి డిమాండ్ ఉందనే విషయాన్ని గ్రహించాడు. క్వాలిటీ ఐస్‌క్రీమ్స్ కేవలం ధనవంతులకేనన్న భావన ఉన్నచోట.. అదే క్వాలిటీ పేద, మధ్యతరగతికి అందిచగలిగితే ఇండోనేషియా మార్కెట్‌లో జెండా పాతొచ్చనేది నియుకి స్పష్టమైంది. అలా 2015లో ఎయిస్ అనే బ్రాండ్ నేమ్‌తో ఐస్‌క్రీమ్‌ను ప్రారంభించాడు. కేవలం 900 నుంచి 1500 ఇండోనేషియన్ రూపాయలకే దాన్ని మంచి నాణ్యతతో అమ్మడం ప్రారంభించాడు. స్థానికంగా అక్కడివారు ఇష్టపడే కొబ్బరిపాల కాఫీ వంటి వివిధ రకాల రుచులతో మార్కెట్‌లోకి ప్రవేశించడంతో పాటు.. రిటెయిలర్స్‌కు ఫ్రీ రిఫ్రిజిరేటర్స్, వారికి కావల్సిన విద్యుత్‌పై సబ్సిడీలిస్తూ వాటిని తన కంపెనీయే భరించేలా మార్కెట్‌ను తనవైపు క్యాప్చర్ చేశాడు నియు.

తక్కువ ఖర్చులో ఎక్కువ క్వాలిటీ అనే నినాదంతో ఆగ్నేయాసియా మార్కెట్‌లోకి దిగిన నియు.. ఇప్పుడు ఇండోనేషియాలోని 1200 జిల్లాల్లో తన ఉత్పత్తులను విక్రయిస్తున్నాడు. ఏడాదికి 2 బిలియన్ యువాన్లు.. అంటే 3,420 కోట్లకు పైగా ఆదాయాన్ని ఆర్జిస్తూ ఆగ్నేయాసియాలో టాప్ మోస్ట్ బ్రాండ్‌గా తన డెయిరీ ప్రోడక్ట్సను నిలబెట్టాడు.

### పేద, మధ్య తరగతి పల్స్ పట్టుకున్న మార్కెట్ స్ట్రాటజీ!

పేద, మధ్య తరగతిని దృష్టిలో పెట్టుకుని మార్కెట్స్‌ను తనవైపు తిప్పుకుంటున్న నియు జెన్నెంగ్ వ్యాపార తత్వం కేవలం లాభాలకే పరిమితమవ్వడం కాకుండా, నాణ్యతను కూడా అందిస్తుండటంతో ఇప్పుడు నియు పేరు అంతటి చైనాతో పాటు, ఆగ్నేయాసియా మార్కెట్‌లోని పాలవ్యాపారంలో మారుమ్రోగిపోతోంది.

ఇదంతా ఒక 600 రూపాయలకు అమ్ముడుపోయి.. చిన్ననాటే కన్న తల్లిదండ్రులు, పుట్టిన దేశం మంగోలియాకు దూరమై.. ఇంకెక్కడో చైనాలో పెరిగిన ఓ వ్యక్తి తిరగరాసిన ఆర్థిక చరిత్ర. అయితే, ఇంతవరకే అయితే, ఎందరో బిలియనీర్స్ లాగే నియు కూడా మిగిలిపోయేవాడు. కానీ, నియుకు తానెదుర్కొన్న ఆర్థిక పరిస్థితులు, చిన్ననాటే తన తల్లిదండ్రులు అమ్మేస్తే ఇంకెవరి దగ్గరో పెరగడం, వారు బానే చూసుకుంటున్నారనుకునే లోపు వారికీ దూరమవ్వడం.. చైనా వీధుల్లో స్కావెంజర్ అవతారమెత్తడం ఇవన్నీ గుర్తున్నాయి. అందుకే, తాను పుట్టిన మంగోలియాలో అనారోగ్యంతో, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న పిల్లలకు వైద్యచికిత్సనందిస్తున్నాడు. తన ఎదుగుదలకు కారణమైన చైనా అంతటా పాఠశాలల నిర్మాణంలో తనవంతు బాధ్యతగా వితరణ చేస్తున్నాడు.

అందుకే, ఇప్పుడు నియు చైనీస్ సోషల్ మీడియాలో ఓ బిజినెస్ సూపర్ స్టార్. పాల విప్లవంలో ఓ కొత్త గాడ్ ఫాదర్. కష్టపడితేనేగానీ తినడానికి రొట్టెముక్క దొరకదని గ్రహించిన్నాట్నుంచి.. ఇవాళ టాప్ మోస్ట్ కంపెనీగా తన పాల ఉత్పత్తుల మెంగ్నియును నిలిపి వార్తల్లో పతాకశీర్షికయ్యాడు నియు జెన్నెంగ్.

**– బాతాఖానీ సౌజన్యంతో...**

---

## టీడీపీ మోసపూరిత హామీలపై

# ప్రజలకు తెలపండి

**వైకాపా నాయకులకు జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ సూచన**



**(సత్యంన్యూస్, ఎచ్చెర్ల)**

తెలుగుదేశం పార్టీతో జతకట్టిన కూటమి పార్టీ నాయకులు 2024 ఎన్నికల్లో అమలుకాని మోస పూరిత హామీలతో అధికారంలోకి వచ్చారని, ఏడాది గడుస్తున్నా ఏ ఒక్క హామీ అమలు చేయలేదని వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఎచ్చెర్ల వైకాపా నియోజకవర్గ నాయకులతో తమ్మినాయుడుపేట గ్రామంలో బుధవారం ఆ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని, వైకాపా నాయకులను, కార్యకర్తలను, వేదిస్తోందన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేయిస్తూ.. అక్రమ కేసులు, అరెస్టులు చేస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ఆడబిడ్డలకు నెలకు రూ.15వేలు అమ్మఒడి పథకాలతో పాటుగా మరోమూడు పథకాలను నేటికీ అమలుపరచలేదని, వీట న్నింటినీ ప్రజలకు తెలియపర్చాలన్నారు. ఎన్నికలు జరిగిన ఏడాది తిరగకముందే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని కృష్ణదాస్ అన్నారు. కూటమి నాయకుల్లో ఒకరికి ఒకరు పొంతన లేదని, రోజుకో రకంగా మాట్లా డుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాజధాని నిర్మాణం, పోలవరం పూర్తి, స్టీల్‌ప్లాంట్ విషయాల్లో రోజుకో విధంగా పొంతన లేని మాటలు ఆడుతున్నారని తెలిపారు. పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం పార్టీ అధిష్టానం కల్పిస్తుందన్నారు. పార్టీ పటిష్టం కోసం ప్రతి కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను వివరించాలన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ మెప్పుకోసం ఏపీ ప్రభుత్వం కూటమి భజన చేస్తుందని విమర్శించారు. ఎచ్చెర్ల నియోజకవర్గం వైకాపా ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అధికారులు అవలంభిస్తున్న తీరు బాధిస్తుందని, అధికారం ఏ పార్టీకీ శాశ్వతం కాదన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ వైకాపా నాయకులు సనపల నారాయణరావు, మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దన్‌రెడ్డి, హేమమాలిని రెడ్డి, జరుగుళ్ల శంకర్రావు, స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్ ప్రతినిధులు పంచాది వెంకట నరసింహామూర్తి, ఎండ రమేష్, ఎంపీటీసీ ప్రతినిధి వావిలపల్లి రామారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు గురుగుబెల్లి రామచంద్రరావు, కార్యకర్తలు గురుగుబెల్లి దివాకరరావు, ముద్దాడ రామకృష్ణ, పైడి సింహాచలం, మూడు మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

---

# దానకర్ణ 'మూర్తి' కన్నుమూత



- **సీవీ నాగజ్యోతి ఛారిటబుల్ ట్రస్ట్ పేరిట లక్షలాది మందికి అన్నం పెట్టిన మానవతామూర్తి**
- **యావదాస్తిని సమాజానికి వెచ్చించిన నర్సింహమూర్తి**

**(సత్యంన్యూస్, శ్రీకాకుళం)**

సీవీ నాగజ్యోతి వెల్ఫేర్ అండ్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకట నర్సింహమూర్తి (82) మంగళవారం రాత్రి 10.55 నిమిషాలకు గుండెపోటుతో కన్నుమూశారు. స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్న సీవీ నాగజ్యోతి ఆనందనిలయం (వృద్ధాశ్రమం) నిర్మాణ దాతగా, ఎన్నో దేవాలయాల అభివృద్ధికి విరాళాలు అందించిన మూర్తి వృద్ధాశ్రమంలోనే గత కొంత కాలంగా ఉంటున్నారు. నిత్యాన్నదాన పథకాన్ని ప్రారంభించి నాలుగేళ్ల నుంచి ప్రతీరోజు వంద మంది పేదలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసిన మహోన్నత వ్యక్తి మూర్తి. ఒక్కగానొక్క కుమార్తె నాగజ్యోతి మరణించడంతో తన యావదాస్తిని సమాజం కోసమే ఖర్చు పెడుతూ, ఆమె పేరు మీదే వృద్ధాశ్రమంలో పై అంతస్తును నిర్మించారు. కరోనా నుంచి ఈయన చనిపోయేవరకు కనీసం 3 లక్షల మందికి ఆయన భోజనం పెట్టారు. ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్‌లో ఇంజినీర్‌గా పని చేసి రిటైరైన మూర్తి తన జీవిత చరమాంకంలో నాగజ్యోతి ఛారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు. మనుషులతో పాటు వీధికుక్కలకు కూడా భోజనం పెట్టాలంటూ ప్రత్యేకంగా వంట చేయించి మరీ ఇచ్చేవారు. ఆయన మృతి పట్ల రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు, సభ్యులు మల్లా చక్రవర్తి, దుర్గా శ్రీనివాసరావు తదితరులు విచారం వ్యక్తం చేశారు. మూర్తి నేత్రాలను రెడ్‌క్రాస్ సేకరించి, ఆయన్ను అమరజీవిగా నిలిపింది.

---

# రిజర్వేషన్ వర్గీకరణపై హర్షం

**(సత్యంన్యూస్, శ్రీకాకుళం అర్బన్)**



ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీగా వర్గీకరించడానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపినందుకు ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుకు, మిగిలిన కేబినెట్ మంత్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సవలాపురపు రమణ మాదిగ ప్రకటించారు. ఈమేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధి, రాజకీయాల్లో సమాన అవకాశాలు పొందేందుకు మంద కృష్ణమాదిగ నాయకత్వంలో మొదలైన ఉద్యమం ఇన్నాళ్లకు సాకారమైందన్నారు. నారా చంద్రబాబునాయుడు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ సమస్య పరిష్కారానికి జస్టిస్ రామచంద్రరావు కమిషన్‌ను ఏర్పాటుచేసి, ఆయన నివేదిక మేరకు 1997లో ఎస్సీ వర్గీకరణకు ఆయన పునాది వేశారని, అప్పట్నుంచీ ఆయనకు అడ్డు తగులుతున్నా, మాటకు కట్టుబడి ముందుకు వెళ్లినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రమణమాదిగ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా ఎస్సీల్లో ఉపకులాలకు అన్యాయం జరిగిందని తీర్పునివ్వడంతో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌ను ఏర్పాటుచేసి, ఇప్పుడు ఆ మేరకు వర్గీకరణకు ముందుకు వచ్చిన కూటమి ప్రభుత్వానికి తాము రుణపడి ఉంటామన్నారు. కొద్ది నెలల్లో జరిగే డీఎస్సీ పరీక్షల్లో కూడా ఈ వర్గీకరణ మేరకే భర్తీ చేపట్టడం చంద్రబాబునాయుడు దార్శనికతకు నిదర్శనమని ఆయన అన్నారు.

---



జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలసి బుధవారం సోంపేట మండలం బారువ హరిత బీచ్ రిసార్ట్‌లో బీచ్ ఫెస్టివల్ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. ముందుగా సంబంధిత అధికారులతో కలసి బీచ్ పరిసరాలు పరిశీలించి చేపట్టవలసిన ఏర్పాట్లపై జిల్లా పర్యటక శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు.

&- సత్యంన్యూస్, ఇచ్ఛాపురం



శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా అటవీశాఖ అధికారి వెంకటేష్, రేంజర్ రాజశేఖర్, అటవీశాఖ సిబ్బంది, ట్రీ ఫౌండేషన్, శ్రీకాకుళం జిల్లా కోఆర్డినేటర్ కె.సోమేశ్వరరావు, మత్స్యకారులు, సముద్ర తాబేలు సంరక్షణ సభ్యులు కలిసి పాత దిబ్బలపాలెం సముద్ర తాబేలు సంరక్షణ కేంద్రం నుంచి 205 సముద్ర తాబేలు పిల్లలను విడిచిపెట్టారు.

- సత్యంన్యూస్, శ్రీకాకుళం